# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 11 సెప్టెంబరు, 2026 | పేజీలు :08


## వెంకటాపూర్ ప్రభుత్వ భూమి స్వాధీనంలో అలసత్వం ఎందుకు?



వివరాలు మెయిన్‌లో...

## భావితరాలకు పోరాట స్ఫూర్తి వీరనారి చాకలి ఐలమ్మ

### నివాళులు అర్పించిన 'కుడ' చైర్ పర్సన్,జిల్లా కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద



**ప్రజాపక్షం/హనుమకొండ :** వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) ఛైర్‌పర్సన్ గుండు సుధారాణి అన్నారు.గురువారం వీరనారి చాకలి(చిట్యాల) ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని న్యూ శాయంపేట జంక్షన్ లో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి  ఛైర్ పర్సన్ గుండు సుధారాణి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద, అధికారులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కుడా ఛైర్ పర్సన్ సుధారాణి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ కేవలం ఒక వర్గం కోసం పోరాడిన మహిళ కాదని, రైతులు, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరవనితగా చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయకుండా అన్యాయానికి వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు.చాకలి ఐలమ్మ పోరాటం మహిళా సాధికారతకు, ఆత్మగౌరవానికి, సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత, సామాజిక న్యాయం, సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి వారిని కోటీశ్వరులుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చేయూతనిస్తోందన్నారు. పోరాటయోధుల త్యాగాలు, పోరాటాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని, ఆమె స్ఫూర్తిని నేటి తరానికి అందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు ఎన్. రవి, వై వి గణేష్, ఎల్ కిషోర్ కుమార్, వరంగల్ ఆర్డీవో సుమ, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు పుష్పలత, లక్ష్మణ్, మత్స్య శాఖ అధికారి శ్రీపతి, డాక్టర్ మధుచందర్, మాజీ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, మాజీ కార్పొరేటర్ చీకటి ఆనంద్, మున్సిపల్, కుడా, ఇతర శాఖల అధికారులతో పాటు ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బోగస్ ఓటర్లు లేని ఓటర్ల జాబితాను రూపొందించే దిశగా సమగ్ర సవరణ

### కలెక్టర్ స్నేహ శబరీష్



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పారదర్శకమైన, బోగస్ ఓ టర్లు లేని ఓటర్ల జాబితాను రూపొందించడమే లక్ష్యంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కా ర్యక్రమం క్షేత్రస్థాయిలో వేగవంతంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.గురువారం మహబూబాబాద్ జిల్లా కురవి మండలం మొగిలిచర్ల, తార్య తండాలలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ నోటీసులు, వివరాల నమోదు కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు.మొగిలిచర్ల పోలింగ్ బూత్ నెంబర్ 60,61, 62, లలో 310 మందికి, తార్యతండా పోలి ంగ్ బూతు నెంబర్ 66 లో 287 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి సేకరించిన ఎన్యూమరేషన్ ఫారాలను పోర్టల్‌లో న మోదు చేసే ప్రక్రియ పూర్తి చేసి, నమోదు చేసిన వివరాలను పాత ఓటరు డేటాతో సరిపోల్చి కచ్చితత్వాన్ని ధ్రువీకరిస్తున్నారు. కొత్త ఓటర్ల నమోదు (ఫారం6): 18 సంవత్సరాలు నిండిన అర్హులైన యువత నుంచి కొత్త ఓటు హ క్కు నమోదు దరఖాస్తులను స్వీకరిస్తారని, ఓటరు వివరాల్లో తప్పుల సవరణ, నియోజకవర్గం మార్పు లేదా ఎపిక్ కార్డు మార్పుల కోసం ఫారం8 దరఖాస్తులను పరిశీలించారు. ఓటర్లు తమ దరఖాస్తుల స్థితిని ,వివరాలను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా సరిచూసుకోవచ్చని అన్నారు. సర్ ప్రక్రియపై సందేహాలు లేదా ఫిర్యాదుల కోసం 1950 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించవచ్చునని ముసాయిదా జాబితా లేదా నమోదుపై ఎలాంటి సందేహాలున్నా నిర్ణీత గడువులోగా ఇ ఆర్ ఎఒ లేదా జిల్లా కలెక్టర్ (డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్) కార్యాలయంలో అప్పీల్ చేసుకోవాలని కోరారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ విజయ, ఎంపిడిఓ వీరబాబు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### గజ్వేల్ ఎసిపి ఆధ్వర్యంలో

## క్లూస్ టీం ఆధారాల సేకరణ

* పసుపు నీటి శుద్ధిఘటనలో మూడు కేసులు నమోదు

*ఎర్రవెల్లి, వర్ధరాజుపూర్, ఫార్మ్‌హౌస్ ఘటనలపై పోలీసుల చర్యలు



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని ఎర్రవెల్లి, వర్ధరాజుపూర్ గ్రామాలతో పాటు ఫార్మ్‌హౌస్ పరిసరాల్లో చోటుచేసుకున్న పసుపు నీటితో ప్రదేశాలను శుద్ధి చేసిన ఘటనలపై పోలీసులు మూడు వేర్వేరు కేసులు నమోదు చేశారు. గజ్వేల్ ఏసిపి నర్సింలు ఆధ్వర్యంలో క్లూస్ టీం పర్యటించి ఆధారాలు సేకరించారు. ఈ నెల 8న మర్కూక్ మండలంలోని వర్ధరాజుపూర్, ఎర్రవెల్లి గ్రామాలతో పాటు ఫార్మ్‌హౌస్ వద్ద కాంగ్రెస్ పార్టీకి చెందిన దళిత నాయకులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన కొందరు వ్యక్తులు ఆయా ప్రదేశాలను పసుపు నీటితో శుభ్రం చేసిన సంఘటనలు చోటుచేసుకున్నాయి.ఈ ఘటనలకు సంబంధించి మర్కూక్ పోలీస్‌స్టేషన్‌లో మూడు వేర్వేరు ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదులపై విచారణ జరిపిన పోలీసులు, వేర్వేరు సంఘటనలకు సంబంధించి మొత్తం మూడు కేసులు నమోదు చేశారు. అలాగే దళితులు నడిచిన నేలను బిఆర్ఎస్ నేతలు శుద్ధి చేశారని సీరియస్‌గా తీసుకున్న సిఎం రేవంత్‌రెడ్డి ఈఘటనపై విచారణ అధికారిగా గతంలో సిద్దిపేట సిపిగా పనిచేసిన విజయ్‌కుమార్ నియమించారు. రెండురోజుల్లో జాయింట్ కమిషనర్ విజయ్‌కుమార్ ఈ ప్రాంతాలను పర్యటించనున్నట్లు విశ్వసనీయవర్గాల తెలిసింది.

## వినాయకచవితికి పకడ్బందీ ఏర్పాట్లు



### కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** వినాయక చవితి ఉత్సవాలు, శోభాయాత్ర, విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత శాఖల అధికారులతో నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం, ఘన్‌పూర్ చెరువుల వద్ద నిమజ్జనానికి అవసరమైన క్రేన్లు, లైటింగ్, జనరేటర్లు, నైపుణ్యం కలిగిన ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. కాళేశ్వరంలో 500కు పైగా విగ్రహాల నిమజ్జనం 2 రోజుల పాటు కొనసాగే అవకాశం ఉన్నందున మూడు భారీ క్రేన్లు, నిరంతర లైటింగ్ టవర్లు, జనరేటర్లను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. శోభాయాత్ర సాగే ప్రధాన రహదారులపై గుంతలను వెంటనే పూడ్చి రహదారులను సురక్షితంగా తీర్చిదిద్దాలని ఆర్ అండ్‌బీ అధికారులను ఆదేశించారు. 10 అడుగులకు మించి ఎత్తున్న విగ్రహాలను తరలించే సమయంలో విద్యుత్ తీగల వల్ల ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖకు సూచించారు. గణేష్ మంటపాలకు ఉచిత విద్యుత్ సరఫరా, కనెక్షన్ల క్రమబద్ధీకరణ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, మంటపాల వద్ద 24 గంటల పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. నిమజ్జనం రోజున వైన్‌షాపులు, బార్లు, కల్లు దుకాణాలు మూసివేసేలా ఎక్సైజ్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎఎస్పి నరేష్ కుమార్, డిఆర్వో వసంత కుమారి, ఆర్‌డిఓ హరికృష్ణ, సింగరేణి జిఎం రాజేశ్వర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, జిల్లా వైద్యాధికారి డా॥ మధుసూదన్, డివిజనల్ పంచాయతి అధికారి మల్లికార్జున రెడ్డి, ఇరిగేషన్, విద్యుత్తు, ఆర్ అండ్ బి, ఎక్సైజ్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్‌లో గణేష్ మంటపాల నమోదు తప్పనిసరి: ఎస్ఐ

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలకు వెంకటాపూర్ మండలం ముస్తాబవుతోంది. ఇప్పుడిప్పుడే గణనాథుల విగ్రహాలు గ్రామాలకు చేరుతున్నాయి. ఈ నేపథ్యంలో వెంకటాపూర్ మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసే గణేష్ మండపాల నిర్వాహకులు సైతం తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వెంకటాపూర్ ఎస్ఐచల్ల రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.వెంకటాపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు చివరి నిమిషం వరకు వేచి చూడకుండా అధికారిక పోర్టల్ ద్వారా సమాచారం ఇవ్వాలని కోరారు. మండపాల వివరాలు ముందుగా తెలిస్తే ఆయా ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు, ట్రాఫిక్ నిర్వహణ, తగిన భద్రతా ఏర్పాట్లు చేసేందుకు వీలుగా ఉంటుందన్నారు. కావున మండలంలోని గణేష్ మండప నిర్వాహకులు పోలీస్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.వివరాలకు వెంకటాపూర్ ఎస్ఐచల్ల రాజు నం బర్8712670083నుసంప్రదించాలన్నా రు.

## మార్కెట్ సబ్ యార్డ్‌ను రైతులకు అందుబాటులోకి తీసుకువస్తా

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని సోడషపల్లి శివారులోని వరంగల్ ఏనుమాముల మార్కెట్ సబ్ యార్డును త్వరలోనే రైతులకు స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యేకడియం శ్రీహరి సహకారంతో అందుబాటులోకి తీసుకువచ్చి రైతులకు ఉపయోగపడే విధంగా కృషి చేస్తామని వరంగల్ జిల్లా ఏనుమాముల మార్కెట్ చైర్మన్ ఎర్ర ప్రియాంక అన్నారు,గురువారం హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని సోడశపల్లి శివారులోని మార్కెట్ సబ్ యార్డ్ అభివృద్ధి పనులను మార్కెట్ కమిటీ డైరెక్టర్ కత్తి సంపత్ ఆధ్వర్యంలో పరిశీలించారు.ఈసందర్భంగా ఎర్ర ప్రియాంక అనీల్ మాట్లాడుతూ మార్కెట్ సబ్‌యార్డులో ముళ్ల పొదలు,చెట్లను తొలగించి విద్యుత్,నీటి సౌకర్యం,కాపౌండారుని ఏర్పాటు చేయడంతోపాటు మార్కెట్ యార్డును రాబోయే పంటలు కొనుగోలు సీజన్ వరకు ప్రారంభించి వరి,పత్తి,మొక్క జొన్న తదితర ధాన్యం నిలువలను వేలేరు మండల రైతులే కాకుండా చుట్టు ప్రక్కల మండలాల రైతులకు ఉపయోగ పడేవిధంగా కృషిచేయడం చేయడం జరుగుతోందని అన్నారు.కార్యక్రమంలో వరంగల్ ఏనుమాముల మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర ప్రియాంక అనీల్ కుమార్ ,డైరెక్టర్లు కత్తి సంపత్,ప్రదీప్‌కుమార్,కాజామియా,మెరుగుప్రభాకర్‌రెడ్డి,తిరుపతి,సిద్ధయ్య,నవీన్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డిని హైదరాబాద్ లోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అసెంబ్లీ సమావేశాలు ఉన్నందున మండలంలోని వివిధ గ్రామాల సమస్యలను తెలియజేశారు. దీంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడం జరిగింది. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మండల అధ్యక్షులు దవేర అనిల్ కుమార్, మండల నాయకులు, గ్రామ సర్పంచ్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్, తదితరులున్నారు.

# శాయంపేట పోచమ్మ బోనాల్లో ఎమ్మెల్యే నాయిని

### రూ.90.50 లక్షలతో నిర్మించిన పోచమ్మ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** శాయంపేటలో నిర్వహించిన పోచమ్మ బోనాల వేడుకల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ సందర్భంగా భక్తులు, స్థానిక ప్రజలతో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రూ.90.50 లక్షల వ్యయంతో నిర్మించిన పోచమ్మ రోడ్డును ప్రారంభించారు. ఎన్నాళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యకు పరిష్కారం చూపుతూ నాణ్యతతో రహదారి నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం, తన కార్యాలయం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు.ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. శాయంపేటలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.వచ్చే ఏడాది వరకు పోచమ్మ ఆలయ అభివృద్ధి మరింత వేగవంతం చేస్తామని తెలిపారు.కుడా చైర్మన్ ,పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు,మాజీ కార్పొరేటర్లు,డివిజన్అధ్యక్షులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు

### హమాలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ డిమాండ్

**ప్రజాపక్షం/ నర్సంపేట :** అసంఘటితరంగా హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, కార్మికుల కోసం ప్రత్యేకంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిప్రతి కార్మికుడిని నమోదు చేయాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి హమాలి కార్మికుడికి నెలకు 10,000 పెన్షన్ ఇవ్వాలని, ప్రతి హమాలి కార్మికుడికి ఈపిఎఫ్,ఈఎస్ఐ గ్రూపు ఇన్సూరెన్స్ ప్రమాద బీమా తప్పనిసరిగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15వ తారీఖున హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సును నిర్వహిస్తుందా అని ఈ సదస్సులో జయప్రదం చేయాల్సిన అవసరం హమాలి కార్మికులకు ఉందని హమాలి కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్, సంఘం రాష్ట్ర నాయకులు బరిగెల కుమార్‌లు అన్నారు. అనంతరం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం బరువులు మోస్తూ శారీరక శ్రమతో జీవనం సాగిస్తున్న హమాలీ కార్మికులకు నేడు కనీస హక్కులు కూడా దక్కడం లేదని, సామాజిక భద్రత, ఉద్యోగ భద్రత, పెన్షన్ వైద్య సదుపాయాలు, ప్రమాద బీమా వంటి ప్రాథమిక రక్షణ కూడా అందడం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను పరిరక్షించాల్సింది పోయి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులు అమలు చేసి దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక హక్కులను బలహీనపరిచే ప్రయత్నం చేస్తున్నారు. ఐఎఫ్‌టియు డివిజన్ ప్రధాన కార్యదర్శి గొర్రె ప్రదీప్, తెలంగాణ హమాలీ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టాలు ఎన్ని ఉన్నా జీవించి సాధిద్దాం

### హనుమకొండ జిల్లా డిఎంహెచ్ ఒ డాక్టర్ ఏ. అప్పయ్య




**ప్రజాపక్షం/హసన్ పర్తి:** ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కష్టాలు ఎన్ని ఉన్నా జీవించి సాధించాలని డాక్టర్ అప్పయ్య అన్నారు. కమిషనర్ కుటుంబ సంక్షేమ, తెలంగాణ ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు హసన్ పర్తి మండలం సిద్ధాపూర్ గ్రామ ప్రభుత్వ జిల్లా ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఆత్మహత్యల నివారణ దినోత్సవంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య హాజరై మాట్లాడుతూ కమిషనర్ కుటుంబ సంక్షేమ శాఖ, తెలంగాణ ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు విద్యాసంస్థల్లో ఆత్మహత్యల నివారణ గురించి జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని విద్యాసంస్థల్లో నిర్వహించాలని ఆయన సూచించారు. ఆత్మహత్యల నివారణ, మానసిక ఆరోగ్యం, చదువులో పిల్లలు ప్రతి ఒక్కరూ ఏ రోజు హోంవర్క్ ఆ రోజే పూర్తి చేయాలని, పిల్లల్లో ఎవరైనావారికివారేమాట్లాడుకోవడం, ఒంటరిగా ఉండడం, ఏమన్నా మానసిక ఆరోగ్య సమస్యలు ఇబ్బందులు తలెత్తి నట్లయితే తల్లి దండ్రులతో టీచర్స్ తో పాల్గొంచు కోవాలని కోరారు, 14416, 104 టోల్ ఫ్రీ నెంబర్ ల యొక్క ప్రాధాన్యతపై తెలియజేశారు. మాట్లాడుదాం విందాం అడగా నిలుద్దాం ప్రాణాలను కాపాడుదాం ప్రతి జీవితం విలువైనదే ఆత్మహత్య నివారణ మన అందరి బాధ్యత అని డి ఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంట ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మురళి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీపాల్, జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రేషన్ కార్డుల్లో ఊరే మారిపోయింది!

**ప్రజాపక్షం/నెక్కొండ:** రేషన్ కార్డు వచ్చింది...కానీ అందులో ఊరి పేరు మాత్రం మరో గ్రామం! నెక్కొండల మండలం గుండ్రపెల్లి గ్రామానికి చెందిన 615 రేషన్ కార్డులపై 'గుండ్రపెల్లి'కి బదులు నెక్కొండ మండలానికి చెందిన మరో గ్రామం 'ముదిగొండ' అని ముద్రితమై రావడం అధికారులచే విస్తుపోయేలా చేసింది. తప్పిదాన్ని గుర్తించిన పంపిణీ అధికారులు ఆ కార్డులను లబ్దిదారులకు అందించకుండా ప్రభుత్వానికి వెనక్కి పంపినట్లు సమాచారం. కొత్త రేషన్ కార్డుల ముద్రణలో చోటు చేసుకున్న ఈ పొరపాటు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారితీస్తోంది. ఒకే గ్రామానికి చెందిన వందలాది కార్డుల్లో ఊరి పేరు మారిపోయి ముద్రితమైతే..డేటా పరిశీలన ఏ స్థాయిలో జరిగిందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముద్రణకు ముందు, అనంతరం వివరాలను తనిఖీ చేయాల్సిన అధికారులు, సిబ్బంది వ్యవస్థపై కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సమయంలో కొన్ని గ్రామాలకు అవసరమైన సంఖ్య కంటే తక్కువ రేషన్ కార్డులు చేరినట్లు తెలుస్తోంది. దీనితో అర్హులైన కుటుంబాలకు కార్డులు అందకపోవడం, అందిన కార్డుల్లో వివరాలు తప్పుగా ఉండడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ఇలాంటి లోపాలు మరెన్ని ఉన్నాయన్నది ప్రశ్నార్థకంగా మారింది. రేషన్ కార్డు పేద కుటుంబాలకు వివరాలే తప్పుగా ఉంటే భవిష్యత్తులో సంక్షేమ పథకాల అమలులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. నెక్కొండలో బయటపడిన 615 కార్డుల వ్యవహారం కేవలం ముద్రణ పొరపాటుగా కొట్టి పారేయకుండా, డేటా సేకరణ నుండి ముద్రణ, పంపిణీ వరకు జరిగిన ప్రక్రియను ప్రభుత్వ అధికారులు సమీక్షించాల్సిన అవసరం ఉంది. తప్పులు దొర్లిన కార్డులను వెంటనే సరిదిద్ది అర్హులైన లబ్దిదారులకు సరైన సమయంలో అందించాలని ప్రజలు కోరుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి కార్డులను గుర్తించి సవరణలు చేపట్టడంతో పాటు తప్పిదాలకు కారణమైన ప్రక్రియను సంబంధిత అధికారులపై చర్యకు ప్రభుత్వం బాధ్యత నిర్ధారించాలని వారు కోరుతున్నారు.

# బస్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

**ప్రజాపక్షం/కాజీపేట :** ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుపరిచే లక్ష్యంతో ప్రతిపాదిత కాజీపేట శాశ్వత ఆర్‌టిసిబస్ స్టేషన్ నిర్మాణానికి రైల్వేకు సంబంధించిన ప్రతిపాదిత స్థలాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి గురువారం పరిశీలించారు.ప్రస్తుతం సిటీ బస్సుల రాకపోకలు కొనసాగుతున్న రైల్వే స్టేషన్ ముందు ఉన్న స్థలాన్ని, రైల్వే పాఠశాల స్థలం, రైల్వే స్టేడియం ప్రాంతంతో పాటు, స్టేడియానికి ఎదురుగా ఉన్న రైల్వేకు చెందిన సుమారు ఎకరం భూమిని కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. కాజీపేట ప్రధాన రహదారి పక్కన ఉన్న హైదరాబాద్‌కు వెళ్లే ఆర్‌టిసిబస్సులు ఆగే బస్టాండ్‌ను కలెక్టర్ పరిశీలించారు.కాజీపేట రైల్వే స్టేషన్ వద్ద శాశ్వత బస్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన రైల్వే శాఖ ద్వారా ప్రతిపాదిత భూమిని సమకూర్చుకోవడం, రైల్వే శాఖతో భూమి మార్పిడి ప్రక్రియను పూర్తి చేయడం, తదితర అంశాలను చర్చించారు.ఈ సందర్భంగా ఆర్‌టిసి ఆర్ఎం భవానీ ప్రసాద్ , డిప్యూటీ ఆర్ఎం కిషన్ రావు, డిఎం ధరమ్ సింగ్, కాజీపేట తహశిల్దార్ రాజు, రైల్వే శాఖ ఇన్స్పెక్టర్ ఆఫ్ వర్క్స్ శ్రీనివాస్, కాజీపేట రైల్వే స్టేషన్ మేనేజర్ రవీందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పోషణ లేని గ్రామంగా ఖానాపూర్

**ప్రజాపక్షం/ఖానాపురం:** ఖానాపురం మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ ఖానాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో 9వ పోషణ మాసం వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ 9 నుండి అక్టోబర్8 వరకు నిర్వహించే ఈ కార్యక్రమాలను గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఖానాపూర్‌ను పోషకాహార లోపం లేని గ్రామంలో తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోషకాహారంపై ప్రతి కుటుంబంలో అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు, కూరగాయలు, ఆకుకూరలతో ఏర్పాటు చేసిన పోషణ ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సిడిపిఒ మధురిమ, అసిస్టెంట్ సిడిపిఒ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుమ, అంగన్‌వాడీ టీచర్లు మల్లికాంబ, నాగమణితో పాటు తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్లకు కౌన్సిలింగ్

**ప్రజాపక్షం/చిట్యాల:** చిట్యాల మండల పరిధిలో అతివేగంగా వెళ్తూ, సరైన పత్రాలు లేని ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్లకు చిట్యాల సిఐ వై సతీష్, ఎస్ఐ పి సతీష్‌తో కలిసి ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన డాక్యుమెంట్లు, పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు(ఫైన్లు) విధించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవ్ వాహనాలను అతివేగంగా నడపరాదని, ట్రాక్టర్లకు సంబంధించిన అన్ని ధృవపత్రాలు విధిగా ఉండాలని స్పష్టం చేశారు. అలాగే రోడ్లపై రవాణా చేసేటప్పుడు ఇసుక ట్రిప్పులను తప్పనిసరిగా టార్పాలిన్ కవర్లతో కప్పి రవాణా చేయాలని హెచ్చరించారు. రోడ్డు భద్రతా నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు మరింత కఠినంగా ఉంటాయని డ్రైవర్లకు తేల్చి చెప్పారు.

## ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యం

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రజల భద్రత లక్ష్యంగా పోలీస్ వ్యవస్థ పని చేస్తుందని భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్ తెలిపారు. ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, శాంతిభద్రతలు, నేర నియంత్రణ చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నేరాల నియంత్రణలో రాజీలేని విధంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి, నాణ్యమైన దర్యాప్తుతో బాధితులకు న్యాయం అందించాలన్నారు. దొంగతనాల నియంత్రణకు గస్తీ, నిఘా పెంచాలని, సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరాలను ఛేదించాలని సూచించారు. ఈ నెల 12న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని, రాజీకి అవకాశం ఉన్న కేసులను న్యాయశాఖ సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామ స్థాయి పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, సీఐలు, ఎస్సైలు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌కు దళితుల ఓట్లతో తగిన బుద్ధి చెప్తాం

వరంగల్ జిల్లా దళిత హక్కుల పోరాట సమితి

కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

**ప్రజాపక్షం/ వరంగల్:** దళితులు నడిచిన ఫామ్‌హౌస్ శుద్ధి చేయించి తన బుద్ధిని చూపించిన కెసిఆర్‌కు దళితుల ఓట్లతో తగిన బుద్ధి చెప్తామని, దళిత స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం, రాజ్యాంగ పదవుల గౌరవాన్ని దిగజార్చే వ్యాఖ్యలు సహించేది లేదని దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘీ ఎలేందర్ అన్నారు. తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో అండర్ బ్రిడ్జి జీవుల అడ్డా వద్ద కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే దళితున్నే ముఖ్యమంత్రినీ చేస్తాను అని చెప్పిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ వైఖరిపై తీవ్రంగా మండిపడ్డారు. తాజాగా కెసిఆర్ ఫామ్‌హౌస్ వద్ద దళితులు తమ సమస్యలపై నిరసన వ్యక్తం చేస్తే, పసుపు నీళ్లు చల్లి శుద్ధి చేయడం ఎనకటి కాలంలో దళితులు నడిచిన భూమిలో అగ్రవర్ణ నాయకులు నడవాలంటే దళితులకు మూతికి ముంత ముడ్డికి తాటాకులు కట్టించేవారు అని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ తాతా మధు వెంటనే తన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకుని, శాసనసభ స్పీకర్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని అలాగే తాత మధుని ఈ సెషన్ వరకు సస్పెండ్ చేయడం కాదు ఎమ్మెల్సీ పదవి నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగ పదవుల గౌరవాన్ని కాపాడేందుకు దళిత సంఘాలు, ప్రజాస్వామిక శక్తులను కలుపుకొని జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ నాయకులు తాళ్ళపల్లి జాన్ పాల్, జన్ను హరిబాబు, రాచర్ల రాజేందర్, జన్ను రాజు, బాణాల మహేష్, సిలివేరు రాజేష్,బొంకురి ఆరోగ్యం, కళకోట్ల కుమారస్వామి, గిద్దెల మానస, పసునూరి ఇమ్మనియల్, రత్నం, సుగుణ, వరలక్ష్మి, సంపూర్ణ, సింగారపు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తోట రంజిత్

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా భూపాలపల్లి జిల్లాకు చెందిన తోట రంజిత్ ను నియమిస్తూ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడువెంకటస్వామి తెలిపారు. తోట రంజిత్ గత కొన్ని ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన సేవలను గుర్తించి అధిష్టానం ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన తోట రంజిత్ మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి నా నియామకానికి సహకరించినలో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, డిసిసి అధ్యక్షులు బట్టు కర్ణాకర్, ఎన్ఎస్‌యుఐ జాతీయ కోఆర్డినేటర్ మార్క అభినయ్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామి లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## శిలాఫలకాలకు పిండ ప్రధానం చేసిన బిఆర్ఎస్

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఏడాది గడిచినా పనులు ప్రారంభం కాకపోవడంతో బిఆర్ఎస్ నాయకులు వినూత్నంగా నిరసన తెలిపారు. పాలపల్లి మండలం ఎస్ఎం కొత్తపల్లి గ్రామం నుంచి దొమ్మటిపల్లి చెరువు వరకు రూ.కోటి నిధులతో మూడు కిలోమీటర్ల తారురోడ్డు నిర్మాణానికి గత ఏడాది సెప్టెంబర్ 10న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శంకుస్థాపన చేశారు. అయితే ఏడాది పూర్తయినా పనులు ప్రారంభం కాకపోవడంతో గురువారం బిఆర్ఎస్ నేతలు శంకుస్థాపనకు పిండ ప్రదానం నిర్వహించారు. శిలాఫలకానికి పిండప్రదానం చేసి వినూత్న రీతిలో ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పులి వెంకటేష్, కిరణ్, నారాయణ, బాపూరావు, రాజయ్య, రమేష్, రాంబాబు, వైకుంఠం, సంపత్ పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన నాయకులు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జనగామ మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికురాలిగా సేవలందించిన నంది నాగమ్మ మృతిచెందడంతో జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ వారి పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు, పట్టణ ముఖ్య నాయకులు పాల్గొని నాగమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పించారు. వారి మృతి పట్ల ప్రగాఢ సానుతాపం వ్యక్తంచేస్తూకుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు.

## మున్సిపల్ చైర్ పర్సన్‌పై కమిషనర్‌కు బిఆర్ఎస్ కౌన్సిలర్ల ఫిర్యాదు

**ప్రజాపక్షం/జనగామ :** జనగామ మున్సిపల్ చైర్ పర్సన్‌పై బిఆర్ఎస్ కౌన్సిలర్లు మున్సిపల్ అడ్మినిస్టేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ కమీషనర్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. జనగామ మున్సిపల్ 18వ వార్డు కౌన్సిలర్ గోపగాని సుగుణాకర్‌ను అకారణంగా, నిబంధనలకు విరుద్దంగా సస్పెన్షన్ చేశారని వెంటనే రద్దు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. బిసి వర్గానికి చెందిన గోపగాని సుగుణాకర్ తన వార్డులో యుడిఎఫ్‌సి నిధుల ద్వారా చేపట్టిన పనులు నాసిరకంగా ఉన్నాయని డిఇకి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. వాట్సప్ ద్వారా సమాచారం పంపినా స్పందించలేదని, కమీషనర్‌కు ఫోటోలు పెట్టినా స్పందించలేదన్నారు. ఈ నెల 1వ తేదీన మున్సిపల్ గ్రూప్‌లో డ్రైనేజి పనులు ఫోటోలు పెట్టి ప్రశ్నించడం జరిగిందన్నారు. దీనికి కక్ష సాధింపుగా ఈ నెల 8న జరిగిన సర్వసభ్య సమావేశం రోజున సమావేశానికి ఆటంకం కలిగించాననే పేరుతో సస్పెన్షన్ చేశారన్నారు. సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూష పర్వతాలు, చేవెల్లి మధు, ప్రసాద్‌తో పాటు కౌన్సిలర్ల భర్తలు పాల్గొన్నారు.

**సిఐకి దళిత, మైనార్టీ కౌన్సిలర్ల ఫిర్యాదు**

దళిత, మైనార్టీ కౌన్సిలర్ల పట్ల చైర్ పర్సన్ కడకంచి బాలమణి చులకనగా చూస్తున్నారని గురువారం జనగామ సిఐ సత్యనారయణరెడ్డికి ఫిర్యాదు చేశారు. చైర్ పర్సన్ తీరుపై కౌన్సిలర్లు సువార్త, మంజు, సాజిత్, ఫాతిమా, సమద్ అభ్యంతరం వ్యక్తం చేశారు. చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో బిఆర్‌స్ నాయకులు బాల్నె సిద్దిలింగం, మల్లిగారి రాజు, తిప్పారపు విజయ్, ఉల్లెంగుల సందీప్, తిరుమల్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సురక్షిత్ జిల్లాగా జనగామ

**ప్రజాపక్షం/జనగామ :** హెచ్ఐవి నియంత్రణ, నివారణ కార్యక్రమంలో 959595య జాతీయ లక్ష్యాలను విజయవంతంగా సాధించి సురక్షిత్ జిల్లాగా జనగామ గుర్తింపు పొందిందని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విజయం అందరి సమిష్టి కృషి ఫలితమేనన్నారు. ఈ స్థాయిని డిసెంబర్ 2027 వరకు నిరంతరంగా కొనసాగించేలా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా హెచ్ఐవి నియంత్రణ నివారణ సంస్థ అధికారులు, సిబ్బంది మరింత సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. అలాగే జగనామ జిల్లాను త్వరోనే సురక్షిత్ ప్లస్ జిల్లా తీర్చిదిద్దేంపకు అవసరమైన చర్యలు చేపటట్టలన్నారు.

**ఉద్యాన, వ్యవసాయ గ్రామీణాభివృద్ధి లక్ష్యాలను వేగంగా పూర్తి చేయాలి**

జిల్లాలో ఉద్యాన, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖల ద్వారా అమలు చేస్తున్న పథకాల లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులతో సమీక్ష నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం రెండు వేల ఎకరాల్లో అయిల్ ఫామ్ సాగు లక్ష్యంగా ఉండగా 523 ఎకరాల్లో పూర్తి చేశారన్నారు. జిల్లాలో రైతులకు నాణ్యమైన మొక్కలు అందుబటులో ఉండేలా చూడాలన్నారు.



డ్రిప్, స్పింక్లర్ వ్యవస్థల విస్తరణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రోత్సహం కల్పించే దిశగా ప్రతి మండలంలో ఇద్దరు మహిళా రైతులను తేనేటీగల పెంపకం కోసం గుర్తించాలనానరు. ఈ సమీక్షలో డిఏఓ అంబికాసోని, ఉద్యానవన శాఖ అధికారి నర్సయ్య, అదనపు డిఆర్‌డిఓ సూరి ఇతర అధికారులు పాల్గొన్నారు.

**పశుసంవర్ధక శాఖలో లక్ష్యాలను పూర్తి చేయాలి**

పశుసంవర్ధక శాఖలో లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న నేషనల్ డిజిటల్ లైవ్‌స్టాక్ మిషన్, భారత్ పశుధన్ పోర్టల్, వ్యాక్సినేషన్, కృత్రిమ గర్భధారణ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ అధికారులు తమ లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తత

జనగామ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జనగామ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ అన్నారు.గురు వారం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధి కారి డాక్టర్ వాణిశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా ముందుగా వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్ ను ఆమె పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో పనిచే యుచున్న వైద్య సిబ్బంది సమయపాలన తప్పకుండా పాటించాలని హెచ్చరించారు. ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని ఆమె సూచించారు. జాతీయ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆమె అన్నారు. ఈ తనిఖీల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, సిహెచ్ఓ రామ్ కిషన్, సూపర్వైజర్ సులోచన, వైద్య సిబ్బంది విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలి

**ప్రజాపక్షం/మంగపేట:** జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ జన విజ్ఞాన వేదిక (జెవీవీ) ములుగు జిల్లా సైన్స్ విభాగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమలాపురం వారి సౌజన్యముతో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ సునీతల సహకారంతో గురువారం విద్యార్థులు మట్టి గణపతి విగ్రహాలను దాదాపుగా 100 పైన విగ్రహాలను తయారు చేశారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి జెవివి హెల్త్ కన్వీనర్ మనిగాలా రాకేష్ మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ కోసం శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం కోసం అహర్నిశలు ముందుండాలని ఆయన కోరారు. చక్కగా గణపతి విగ్రహాలు తయారు చేసిన ముగ్గురు విద్యార్థులకు ట్రోఫీలను పాల్గొన్న అందరు విద్యార్థులకు సర్టిఫికెట్‌లను బహుకరించారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ సునీత ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఐని కలిసిన కన్జ్యూమర్ ఫోరం సభ్యులు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ఇటీవలే భూపాలపల్లి నూతనంగా సిఐగా బాధ్యతలు స్వీకరించిన చెన్నూరి శ్రీనివాస్ ను ద నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ సభ్యులు భూపాలపల్లి జిల్లా చైర్మన్ మేకల మల్లేష్, అడ్మిన్ చైర్మన్ సిరంగి గోవర్ధన్, వైస్ చైర్మన్ ఆసం సురేష్, గాజ వేణు లు సిఐని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి కన్జ్యూమర్ రైట్స్ సంబంధించిన డైరీ ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, వినియోగదారులకు ఎలాంటి ఆటంకాలు జరిగిన, నష్టం జరిగినా నా దృష్టికి తీసుకు వస్తే నేను నా వంతుగా సహకరిస్తానని తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/తాడ్వాయి :** దళితులు నడిచిన రహదారి మైలైందంటూ పసుపు నీటితో శుభ్రం చేసిన బిఆర్ఎస్ నాయకులను గుర్తించి అంటరానితనం, కులవివక్ష చట్టాల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవల్సిందిగా ఎస్‌సి సెల్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వావిలాల రాంబాబు, తాడ్వాయి మండల ఎస్‌సి సెల్ కాంగ్రెస్‌అధ్యక్షుడు పురుషోత్తం నారాయణ తాడ్వాయి ఎఎస్ఐకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌సిసెల్ కాంగ్రెస్‌అధ్యక్షుడు పురుషోత్తం నారాయణ మాట్లాడుతూ శుద్ధీకరణ కార్యక్రమం నిర్వహించిన ప్రతి ఒక్కరిని గుర్తించి చర్యలు తీసుకోవాలని , వారికి ఎవరినుండైనా ఆదేశాలు వచ్చాయో అనే విషయంపై సమగ్ర దర్యాప్తు చేసి ఆరోపణలు నిజమని తేలితే ఆర్టికల్ 17లోని అంటరానితనం నిషేధానికి విరుద్ధమైన చర్యగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు గజ్జల సంపత్, మండల నాయకులు బండారి చంద్రయ్య, తాడ్వాయి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**ప్రజాపక్షం/తాడ్వాయి :** రాష్ట్రమంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు పైడాకుల ఆశోక్ సూచనతో సీయం రీలిఫ్ ఫండ్ చెక్కులను నార్లపూర్ సర్పంచ్ తోలెం కృష్ణ పంపిణీ చేశారు. నార్లపూర్ గ్రామ పంచాయతీ కార్యలయంలో లబ్దిదారుడు దరావత్ సురేష్‌కి లక్ష నలబైవేల రూపాయల చెక్‌ను అందించారు. ఈ సందర్భంగా తోలెం కృష్ణ మాట్లాడుతూ పేదల పాలిట సీయం రీలీఫ్ పండ్ ఒక వరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడారం సర్పంచ్ పీరిల భారతివెంకన్న, నార్లపూర్ ఉప సర్పంచ్ కట్కూరి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్‌కు నివాళులు అర్పించిన సంఘం నాయకులు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తి మండలానికి చెందిన రేషన్ డీలర్ ఎడవెల్లి దయాకర్ అనారోగ్యంతో మృతిచెందగా గురువారం వారి నివాసానికి తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు కలిసి దయాకర్ పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి డిటిదేవ నాయక్, మండల సంఘం అధ్యక్షులు సోమేశ్వర్, యాకయ్య,రామస్వామి, ఆంజనేయులు, బాబు, రాఘవులు, కుమార్, పార్వతి, హత్య రామ్ నాయక్, డీలర్లు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అర్ధిక సాయం

**ప్రజాపక్షం/తాడ్వాయి :** ఇటీవల అనారోగ్యంతో మరణించిన బంగారి శ్రీనివాస్ గారి కుటుంబానికి రాష్ట్రమంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు పైడాకుల ఆశోక్ సూచనతో మాజీ మండల అధ్యక్షుడు బొల్లు దేవెందర్ ముదిరాజ్ పరామర్శించారు. మృతునికి చిత్రపటానికి పూలమాల వేసి నివాళుళర్పించి కుటుంబానికి భరోసానిచ్చారు. దశదిన కర్మల నిమిత్తం రూ. 5000/ అర్థికసాయమ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మేడారం ట్రస్టు బోర్డు మాజీ చైర్మెన్ ఆరెమ్ లచ్చు పటేల్, మాజీ పీఎస్ చైర్మెన్ పాక సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలోకి బిసి జిల్లా అధ్యక్షుడు నామని

**ప్రజాపక్షం/గూడూరు;**భారతీయ జనతా పార్టీ బలోపేతానికి మరో ముందుడుగు పడింది. బిసిజిల్లా అధ్యక్షుడు నామని సదానందం బిజెపిలో చేరారు. బిజెపి రాష్ట్ర నాయకలు రాంబాబు నాయక్ మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం జరిగిన కార్యక్రమంలో నామని సదానందం పార్టీ కండువా కప్పుకున్నారు.ఈసందర్భంగా రాంబాబు నాయక్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధికార్యక్రమాలు ప్రజా సంక్షేమ పథకాలు బిజెపి సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.నామని సదానందం చేరికతో బిజెపికి మరింత బలం చేకూరుతుందని నాయకలు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు మెరుగు మల్లయ్య అనిల్ దేసు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన కార్తీక్‌కు ఘన సన్మానం

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**ఎంబిబిఎస్ సీటు సాధించి ఉన్నత విద్యాభాసానికి ఎంపికైన కడారి కార్తీక్ ను తెలంగాణ వీరభద్రియ కుల సంఘం పసర ఆధ్వర్యంలో సంఘం సభ్యులు, బంధుమిత్రులు ఘనంగా సన్మానించారు. కడారి కార్తీక్ స్వర్గీయ కడారి వెంకటేశ్వర్లు రేణుక దంపతుల కుమారుడు కష్టపడి చదివి వైద్య వైద్యలో సీటు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పసర గ్రామ సర్పంచ్ భూక్య సుమలత హాజరయ్యారు . ఎంబిబిఎస్ సీటు సాధించిన కార్తీక్‌ను అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల క్రమశిక్షణతో చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. కార్తీక్ ఎంబిబిఎస్ సీటు సాధించడం తన కుటుంబానికే కాకుండా పసర గ్రామానికి వీరభద్రియ కుల సంఘానికి కూడా గర్వకారణమని పేర్కొన్నారు.కార్యక్రమంలో కడారి సుభాష్ కడారి సంతోష్ మాల్యాల సాయిబాబు మక్కల శ్రీను కడారి శ్రీకాంత్ కడారి అనిల్ కాటి సంజయ్ కడారి నిఖిల్ తదితర సంఘం సభ్యులు బంధు మిత్రులు పాల్గొని కార్తీక్‌ను అభినందించారు. కార్తీక్ తల్లిదండ్రులు కుటుంబసభ్యులు సం తోషం వ్యక్తం చేస్తూ సన్మానించిన సంఘం సభ్యులకు బంధుమిత్రలకు కృతజ్ఞతలు తెలిపారు.

## పారదర్శకంగా కేంద్రీయ విద్యాలయ ప్రవేశాల లక్కీ డ్రా





### సిఫార్సులకు తావులేకుండా నిబంధనల ప్రకారమే ప్రవేశాలు

### అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్

**ప్రజాపక్షం/ములుగు:** కేంద్రీయ విద్యాలయ ప్రవేశాలకు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా లక్కీ డ్రా నిర్వహించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి తెలిపారు. గురువారం ములుగు సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండలం జవహర్‌నగర్ ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయ తరగతుల్లో ప్రవేశాల కోసం లక్కీ డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్రీయ విద్యాలయ ప్రవేశాల ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, ఎలాంటి సిఫారసులు, పైరవీలకు తావులేకుండా కేంద్రీయ విద్యాలయ నిబంధనలను అనుసరించి నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎ సిద్దార్థ రెడ్డి, కేంద్రీయ విద్యాలయ ప్రధానాచార్యులు సీతారాం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ దూరంగా ఉండాలి: ఎస్‌పి

**ప్రజాపక్షం/గూడూరు;** క్రీడలు విద్యార్థుల జీవితాల్లో క్రమశిక్షణ సమయపాలన పట్టుదల ఆత్మవిశ్వాసం నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు శారీరక మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతాయని మహబూమబాబాద్ జిల్లా ఎస్పి డా శబరీష్ అన్నారు. గూడూరు మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్(బాలుర) పాఠశాలలో నిర్వహించిన 70 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ గూడూరు జోనల్ స్థాయి క్రీడా పోటిలు ఎంపిక కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థి క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు తమకు ఇష్టమైన క్రీడలో నిరంతరం సాధన చేస్తూ ఉన్నత లక్ష్యాలను నిర్ధేశించుకోవాలన్నారు.ఓటమిని వైఫల్యంగా కాకుండా మరింత మెరుగ్గా రాణించేందుకు వచ్చిన అవకాశంగా భావించాలన్నారు. క్రమశిక్షణ నిరంతర సాధన పట్టుదలే విజయానికి బలమైన పునాదులని పేర్కోన్నారు.

**లక్ష్యసాధనకు కృషి**

విద్యార్థులు మాదకద్రవ్యాలు చెడు వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలని ఎస్పీ హెచ్చరించారు.తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని కోరారు.

**సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం**

విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు కార్యక్రమంలో సైబర్ మోసాలు మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన పోస్టర్లను ప్రదర్శించారు.సైబర్ నేరగాళ్ల వలలో పడుకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు.జిల్లాకు పేరు తీసుకురావాలి క్రీడలు విద్యలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించేలా విద్యార్థులు కష్టపడి సాధన చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. డిఎస్‌పి తిరుపతిరావు సీఐ వినయ్‌కుమార్ ఎస్ఐ రమేష్‌బాబు కొత్తగూడ గూడూరు గంగారం ఎం ఈఓలు గుమ్మడి లక్ష్మీ నారాయణ సుజాత విష్ణువర్ధన్ ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నిరోధించడం మన బాధ్యత



**ప్రజాపక్షం/ నర్సంపేట :** బాల్య వివాహాలను నిరోధించడం మన బాధ్యత అని నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని మున్సిపాలిటీలో స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ సహకారంతో ముద్రించిన బాల్య వివాహాలను నిరోధించడం మన బాధ్యత, ఇప్పుడే పెళ్లి వద్దు! చదువే కావాలి, బాల్య వివాహాలను నిలిపి వేయండి, బాల్య వివాహాలను అరికడదాం, బాలికల విద్య మరియు సాధికారతను సాధిద్దాం అనే గోడ పత్రికలను మున్సిపల్ ఛైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మి రామానంద్, కమీషనర్ కాటం భాస్కర్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మి రామానంద్ మాట్లాడుచు చిన్నారి బాలికలకు జరిపించే బాల్యవివాహాలను నిరోధించడం సమాజం లోని ప్రతీ ఒక్క పౌరుని బాధ్యత అని, బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, కస్తూర్భా మహిళా మండలి అధ్యక్షురాలు గుర్రం అరుణ, మహిళా సభ్యులు కొయ్యడి సరళ, వేములపల్లి ఉమాదేవి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మౌనం వీడితే..ప్రాణం నిలుస్తుంది: డిఎంహెచ్ఒ




**ప్రజాపక్షం/ములుగు:** ఆత్మహత్యల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ములుగు జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ ఆత్మహత్య తీవ్రమైన ప్రజారోగ్య, మానసిక సమస్య అని తెలిపారు. బాధను మనసులో దాచుకోకుండా మౌనం వీడి ఇతరులతో బహిరంగంగా మాట్లాడితే ఆత్మహత్యలను నివారించవచ్చన్నారు. తాత్కాలిక సమస్యలకు సరైన సమయం, చిన్నపాటి ఓదార్పు, అవసరమైన సహాయం అందిస్తే ఒక ప్రాణాన్ని కాపాడవచ్చని పేర్కొన్నారు. ఆత్మహత్యలపై మాట్లాడడాన్ని అవమానంగా భావించే సామాజిక ధోరణిని మార్చాల్సిన అవసరం ఉందన్నారు. బాధితుల పట్ల సానుభూతితో వ్యవహరిస్తూ, వారికి అండగా నిలిచి, సమాజ దృక్పథంలో మార్పు తీసుకురావడమే ర్యాలీ ఉద్దేశ్యమన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరింటిండెంట్ డాక్టర్ బిక్షపతిరావు మాట్లాడుతూ తీవ్ర ఒత్తిడి, నిరాశతో బాధపడుతున్న వారిని కుటుంబ సభ్యులు, స్నేహితులు గుర్తించి మాటల ద్వారా మనోధైర్యయం కల్పించాలని సూచించారు. అవసరమైతే మానసిక వైద్య నిపుణులతో కౌన్సిలింగ్ ఇప్పించాలని తెలిపారు. అసంక్రమిక వ్యాధుల నియంత్రణ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రంజిత్ మాట్లాడుతూ మానసిక సమస్యలు, సందేహాల నివృత్తి కోసం టోల్‌ఫ్రీ 14416 టెలిమానస్‌కు ఫోన్ చేసి 24గంటలు సలహాలు, సూచనలు పొందవచ్చన్నారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో ఆత్మహత్యల నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సైకియాట్రిస్ట్ డాక్టర్ గౌతమ్, డాక్టర్ శ్రీకాంత్, మాస్ మీడియా అధికారి సంపత్, ఎన్‌సిడి ప్రోగ్రాం కోఆర్డినేటర్ వెంకట్‌రెడ్డి, ఆర్‌బిఎస్‌కే వైద్యులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

### మహబూబాబాద్ జిల్లా ఎస్‌పి డా. శబరీష్

**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పి డా.శబరీష్ ఆదేశించారు. స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పి ఆధ్వర్యంలో జిల్లాలోనిడిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు, గణేష్ విగ్రహాల ఏర్పాటు, నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా చర్యలతో పాటు నేర నియంత్రణ, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసుల పరిష్కారం, పోలీసింగ్‌లో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై ఎస్పి సమీక్షించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాల సంఖ్య, ప్రాంతాలు, నిర్వాహకుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేసుకోవాలని ఎస్‌పిసూచించారు. గణేష్ విగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన దరఖాస్తులను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా స్వీకరించి, అనుమతుల ప్రక్రియను పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి విగ్రహం వివరాలను జియో ట్యాగింగ్ చేయడంతో పాటు పోలీస్ స్టేషన్ పరిధిలోని విగ్రహాలపై పూర్తి సమాచారం అందుబాటులో ఉంచాలన్నారు.ప్రజల రాకపోకలకు, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగే విధంగా ప్రధాన రహదారులను బ్లాక్ చేసి విగ్రహాలను ఏర్పాటు చేయకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తగిన భద్రతా ఏర్పాట్లు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.ప్రతి మండలంలో ఉన్న గణేష్ నిమజ్జన ప్రాంతాల వివరాలను ముందుగానే సేకరించి, ఆయా ప్రాంతాలను అధికారులు స్వయంగా పరిశీలించాలని ఎస్పి ఆదేశించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. నిమజ్జన ఊరేగింపుల్లో డీజేలకు అనుమతి లేదని, నిబంధనలను కఠినంగా అమలు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.నమోదైన ప్రతి కేసులో సమగ్రంగా, శాస్త్రీయ పద్ధతిలో దర్యాప్తు చేపట్టి ఆధారాలను పకడ్బందీగా సేకరించాలని ఎస్‌పి సూచించారు. కేసుల దర్యాప్తులో జాప్యం లేకుండా నిర్ణీత సమయంలో దర్యాప్తును పూర్తి చేసి, పెండింగ్ కేసులను సకాలంలో డిస్పోజ్ చేయాలని ఆదేశించారు.దర్యాప్తు నాణ్యతను పెంచి, పక్కా ఆధారాలతో ఛార్జ్‌షీట్లు దాఖలు చేసి, నేరస్తులకు శిక్ష పడేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. జిల్లాలో కన్విక్షన్ రేట్‌ను పెంచే విధంగా దర్యాప్తు అధికారులు సమన్వయంతో పనిచేయాలని. ప్రతి కాల్‌ను సీరియస్‌గా పరిగణించి, బాధితులకు సకాలంలో పోలీసు సహాయం అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు .రాత్రి వేళల్లో పోలీసుల గస్తీని మరింత పటిష్టం చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు, నేర చరిత్ర కలిగిన వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని ఎస్పీ సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింకులు, మోసపూరిత కాల్స్ తదితర సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, గణేష్ ఉత్సవాల సమయంలో పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని ఎస్‌పిడా. శబరీష్, ఐపీఎస్ ఆదేశించారు.

## నిరుపేదలకు అండగా సిఎంఆర్‌ఎఫ్



**ప్రజాపక్షం/నెక్కొండ:** అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు సిఎం సహాయనిధి అండగా నిలుస్తోందని నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణ అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో బండి రమ్యకు రూ.16వేలు, తాళ్లపల్లి చెన్నకేశవులకు రూ.13500 విలువైన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను గురువారం అందజేశారు. ప్రయివేట్ ఆసుపత్రుల్లో చికిత్సకు భారీగా ఖర్చవుతున్న నేపథ్యంలో సిఎంఆర్‌ఎఫ్ ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేసి సకాలంలో సహాయం అందిస్తున్న ప్రభుత్వానికి, ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతుల సారంగపాణి, తాళ్లపల్లి భాస్కర్, వనం యాకాంతం, రావుల భాస్కర్‌రెడ్డి, ఇండ్ల రవి, పొట్లపల్లి వీరస్వామి, తాటిపాముల వెంకన్న, మూసిన సారయ్య, చల్లా కమలాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్‌పి పరితోష్ పంకజ్



ప్రజాపక్షం /సంగారెడ్డి : జిల్లాలో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. ఉత్సవాల సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళికతో పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వినాయక చతుర్థి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్‌పితో కలిసి కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు శోభాయాత్రలు, నిమజ్జన కార్యక్రమాలను సురక్షితంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. గణేష్ మండపాల ఏర్పాటులో నిర్వాహకులు నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. మండపాల వివారాలను నిర్వాహకులు సంబంధిత అధికారులకు ముందుగానే తెలియజేయాలని సూచించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలను నివారించేందు నాణ్యమైన విద్యుత్‌వైరింగ్ తగిన భద్రతా పరికరాలు ఏర్పాటు చేసుకునేలా చూడాలని అన్నారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈత గాళ్లను అందుబాటులో ఉంచడంతో పాటు క్రేన్లు, తగిన లైటింగ్, బారికేడింగ్ ,అత్యవసర వైద్య సేవలు నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యే వరకు సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించేలా ప్రజలు ముఖ్యంగా యువతలో విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణహితంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతి భద్రతలకు ఎలాంటి వి ఘాతం కలగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. నిమజ్జన కార్యక్రమంలో పోలీసుల సూచనలు నిబంధనలను నిర్వాహకులు తప్పని సరిగా పాటించాలని ఎస్‌పి కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని ప్రజలకు అవగాహన కల్పించేదుకు కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రూపొందించిన గోడపత్రికలను జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఆవిష్కరించారు. అనంతరం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు , కాలుష్య నియంత్రణ మండలి పంచాయతీ రాజ్, విద్యుత్ ఆర్ అండ్ బి మత్స్య శాఖ, నీటిపారుదల వైద్య ఆరోగ్యశాఖ ,పోలీస్ శాఖ, అగ్నిమాపక శాఖలు అదికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజనల్, అధికారులు సంగారెడ్డి తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మంటపం నిర్వాహకులు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

ఎస్ఐ పోచయ్య




ప్రజాపక్షం/రేగోడు : మండలంలోని ఆయా గ్రామాల్లో గణేష్ మండపాల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని బుధవారం రేగోడ్ ఎస్ఐ పోచయ్య అన్నారు. గణేష్ మండపం నిర్వాహకులు ముందుగా మీసేవ ఆన్‌లైన్‌లో ప్రాథమిక సమాచారంతో నమోదు చేయాలని సూచించారు. గణేష్ మండపాల లోకేషన్, నిమజ్జన వివరాలు తెలిచేయాలని అన్నారు. అప్రాంతంలో తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని ఎస్ఐ పోచయ్యసూచించారు.

# గోమారంలో ఎస్‌జిఎఫ్ క్రీడలు



ప్రజాపక్షం/శివ్వంపేట : శివ్వంపేట మండలం గోమారం జడ్పీపాఠశాల మైదానంలో ఎంఈఓ బుచ్యానాయక్ ఆధ్వర్యంలో ఎస్‌జీఎఫ్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలీబాల్, ఖోఖో, కబడ్డి క్రీడలు నిర్వహించారు. ఫ్లెమింగ్ ల్యాబోరేటరి యాజమాన్యం రాజేందర్, రత్నాకర్‌లు బహుమతులు అందజేసేందుకు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ వైస్‌చైర్మన్ మాధవరెడ్డి, సర్పంచ్ కుమ్మరి హైమావతి, ఉపసర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, హెచ్ఎం, పీఈటీలు తదితరులు ఉన్నారు.

# అమావాస్య సేవతో తరిస్తున్న సాయిరాం గుప్తా



ప్రజాపక్షం /పటాన్‌చెరు : సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణం సాయి లక్ష్మి డాక్యుమెంట్ రైటర్ చైర్మన్ సమాజసేవకుడు సాయి రాంగుప్త తన మిత్ర బృందంతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ప్రతి అమావాస్య రోజు ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడమే నిజమైన మానవ సేవ అని నమ్మి వందలాది మందికి ఉచితంగా అన్న ప్రసాద వితరణ చేస్తున్నారు. కార్యక్రమానికి సహకరిస్తున్న నా గురువర్యులు గూడెం మహిపాల్‌రెడ్డి మధుసుదన్‌రెడ్డి నా మిత్రుడు గూడెం విక్రమ్ రెడ్డి వీరికి మా మిత్ర బృందం తరపున పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ అన్నదాన కార్యక్రమంలో నాగరాజు గాంది జగదీశ్వర్ రెడ్డి, సతీష్‌రెడ్డి, శివారెడ్డి, ఎంజాల శ్రీను, రమేష్ రమేష్ చంద్రయ్య స్నేహ సాబీర్ ,పలువురు స్థానిక ప్రముఖులు స్వచ్ఛంద సేవకులు ,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా 3వ జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ

ప్రజాపక్షం /సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 3వ జాతీయ లోక్ అదాలత్ ను 12 న సంగారెడ్డి జిల్లా కోర్టుతో పాటు జహీరాబాద్ , జోగిపేట ,నారాయణ ఖేడ్, జిన్నారం కోర్టు ప్రాంగణాల్లో నిర్వహిస్తున్నట్లు సంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి అండ్ సెషన్స్ జడ్జీ , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ జి. భవాని చంద్ర తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా వివిధ రకాల సివిల్,క్రిమినల్, చెక్ బౌన్స్, మోటార్ వాహన ప్రమాద పరిహార కేసులు ,కుటుంబ వివాదాలు, బ్యాంకింగ్, ఇతర రాజీ పడదగిన కేసులను ఇరుపక్షాల పరస్పర అంగీకారంతో త్వరతగతిన పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా సమయం, డబ్బు ఆదా కావడంతో పాటు ఇరుపక్షాల మధ్య సుహృద్భావ వాతావరణం ఏర్పడుతుందని కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్యను తగ్గించేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని న్యాయమూర్తి పేర్కొన్నారు. 12 న నిర్వహించనున్న 3వ జాతీయ లోక్ అదాలత్ అత్యధిక సంఖ్యలో కేసులను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని న్యాయాధికారులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు సంబంధిత శాఖల అధికారులను కోరారు. ప్రజలు తమ కేసుల పరిష్కారం కోసం సంబంధిత కోర్టు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ /తాలుకా న్యాయ సేవా కమిటీని సంప్రదించి లోక్ ఆదాలత్ ద్వారా పరిష్కరించుకునేందుకు ముందుకు రా వాలని జి. భావాని చంద్ర పిలుపు నిచ్చారు. రాజీ మార్గమే ఉత్తమ మార్గల లోక్‌ఆదాలత్ ద్వారా త్వరితగతిన న్యాయ అనే లక్ష్యంతో 3వ జాతీయ లోక్ ఆదాలత్‌ను విజయవంతం చేయడానికి అన్ని వర్గాలు సహకరించాలని ఆమె కోరారు.

# ఫ్రూట్ వ్యాపారులకు పోలీసుల హెచ్చరిక

రోడ్డు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

ఎస్ఐ రంజిత్ కుమార్

ప్రజాపక్షం/నర్సాపూర్: పట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న ఫ్రూట్ వ్యాపారులకు పోలీసులు కీలక హెచ్చరిక జారీ చేశారు. నర్సాపూర్ పట్టణంలో ఫ్రూట్ షాపుల ముందు, రోడ్లపై, రోడ్డు మార్జిన్‌లో, ఫుట్‌పాత్‌పై ఫ్రూట్ బండ్లు, పండ్ల బాక్సులు ఏర్పాటు చేసి వ్యాపారం చేయడం వల్ల ట్రాఫిక్‌కు, పాదచారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతోందని పోలీసులు తెలిపారు. ముఖ్యంగా బస్టాండ్ పరిసర ప్రాంతం, నర్సాపూర్ చౌరస్తా పరిసరాల్లో రోడ్డును ఆక్రమించి ఫ్రూట్ బండ్లు ఏర్పాటు చేయడం వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఇప్పటికే పలుమార్లు సూచనలు చేసినా నిబంధనలు పాటించని వ్యాపారులపై ఇకపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రోడ్లపై బండ్లు పెట్టి వ్యాపారం చేయడం ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని తెలిపారు. వ్యాపారులు తమ బండ్లు, బాక్సులు, ఇతర సామగ్రిని రోడ్లపైకి తీసుకురాకుండా నిర్ణీత, అనుమతించబడిన ప్రదేశంలోనే వ్యాపారం నిర్వహించాలని సూచించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు పోలీసులకు సహకరించాలని కోరారు.

# శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

ఎస్ఐ శంకర్



ప్రజాపక్షం/అల్లాదుర్గం: శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని స్థానిక ఎస్ఐ శంకర్ తెలిపారు. గురువారం పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణేష్ మంటపాలు నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులకు మంటపాల వివరాలను ఆన్లైన్ రిజిస్ట్రేషన్ తప్పకుండా చేసుకోవాలని అన్నారు. మంట పాల వద్ద సరైన విద్యుత్ వైరింగ్ అగ్నిమాపక భద్రత తగినంత లైటింగ్ సీసీ కెమెరాలు, శబ్ద కాలుష్య నిబంధనలు పాటించి డీజేలు లోడిస్ స్పీకర్లు పోలీసులు అనుమతించిన విధంగా ఊరేగింపు లో మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ట్రాఫిక్ అంతరాయాలు కలగకుండా అయిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు మంటపై యువకులు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# తుది ఓటరు జాబితాకు కసరత్తు

తహసీల్దార్ అశోక్



ప్రజాపక్షం / కొండాపూర్ : సర్ ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాలో నమోదైన పేర్లు వివరాల్లో ఉన్న తప్పులను సరిచేసి తుది జాబితను రూపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కొండాపూర్ తహసీల్దార్ అశోక్ తెలిపారు. గురువారం కొండాపూర్ మండలంలోని చెర్లగోపులారం , మమ్మధాపూర్ ,గ్రామాలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నోటీసులు అందుకున్న దరఖాస్తుదారులు, తమకు సంబంధించిన ఆధారాలు, ధ్రువపత్రాలతో హాజరు కాగా అధికారులు వాటిని పరిశీలించారు. ఓటరు, పేరు వివరాల్లో ఉన్న తేడాలను గుర్తించి అవసరమైన సవరణలు చేపట్టారు. తహసీల్దార్ అశోక్ ఎంపిడిఓ సౌ మ్యశ్రీ, స్వయంగా కార్యక్రమంలో పాల్గొని సవరణల ప్రక్రియను పరిశీలించారు ఎస్ఐఆర్‌లో భాగంగా వచ్చిన తప్పులను నోటీసులు ద్వారా సంబంధిత ఓటర్లకు తెలియజేసి వారి నుంచి ఆధారాలు తీసుకుని పరిశీలించిన అనంతరం సరిచేసి ఫైనల్ లిస్టును రూపొందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ప్రక్రియకు గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులు సహకరించాలని తహసీల్దార్ అశోక్ కోరారు. కార్యక్రమంలో బిఎల్ఓ అనసూయ, సర్పంచ్ మహేశ్వరీ, సతీష్, ఎంపిడిఓ, సౌ మ్య శ్రీ, గొల్లరాములు, కిష్టయ్య, వార్డు సభ్యుడు రవీందర్ పాల్గొన్నారు.

# రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ఎమ్మెల్యే చొరవ చూపాలి

బిజెపి కౌన్సిలర్ శంకర్‌గౌడ్

ప్రజాపక్షం/రామాయంపేట: రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు చొరవ చూపాలని బిజెపి కౌన్సిలర్ శంకర్‌గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా వెనుకబడిన ఈప్రాంతానికి రెవెన్యూ డివిజన్ హోదా లబిస్తే పరిపాలనా సౌలభ్యంతో పాటు అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. డివిజన్ కోసం గతంలో అన్ని వర్గాల ప్రజలు ఏకమై నెలల తరబడి ఉద్యమాలు నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. పట్టణ కేంద్రంగా పెద్ద ఎత్తున ఆందోళలు చేపట్టి డివిజన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలను కోరినప్పటికి ప్రజల ఆకాంక్ష ఇప్పటికి నెరవేరలేదన్నారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల రామాయంపేట పూర్తిగా వెనుకబడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా ఎమ్మెల్యేపై ఒత్తిడి తీసుకువచ్చి డివిజన్ సాధనకు కృషి చేయాలన్నారు.

# ఫామ్ పాండ్ పనులు పరిశీలన



ప్రజాపక్షం / కొండాపూర్ : కొండాపూర్ మండలంలోని తొగర్పల్లి గ్రామంలో ఫామ్ పాండ్ నిర్మాణ పనులను జిల్లా పరిషత్ సీఈఓ జానకిరెడ్డి అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. సీఈఓ పాటు కొండాపూర్ ఎంఎస్ఓ జహీరాబాద్ ఏపీడి కొండాపూర్ ఎంపిడిఓ సౌమ్యశ్రీ తదితర అధికారులు పాల్గొని పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఫామ్ పాండ్ పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## రైతులకు లింగాకర్షణ బుట్టల పంపిణీ

**ప్రజాపక్షం/బెజ్జంకిః** రైతు సహయకారిగా లూయిస్ డ్రేఫస్ కంపెనీ (ఎల్‌డీసీ) పని చేస్తూ పంటల సాగులో శాస్త్రీయ పద్ధతులను అందిస్తుందని ఎల్‌డీసీ సంస్థ ప్రతినిధి అఖిలేష్ తెలిపారు.గురువారం మండల పరిధిలోని పెరుకబండ గ్రామంలోని రైతు వేదికలో మారీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎల్‌డీసీ సహకారంతో పత్తి పంట సాగులో ఆశించే గులాబీ రంగు పురుగు నివారణకు సుమారు 150 మంది రైతులకు 1500 లింగాకర్షణ బుట్టలను పంపిణీ చేశారు.గులాబి రంగు పురుగు ఊధృతిని గుర్తించి సకాలంలో నివారణ చర్యలు చేపట్టాలని ఏవో రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మారీ సంస్థ ప్రతినిధులు రాజు, సుజాత, రేఖ, బొర్ర రమేష్, బోనగిరి మహేష్, రైతులు పాల్గొన్నారు.

## 'సింప్లీ ఫ్రెష్' ఎదుట కార్మికుల ధర్నా

**ప్రజాపక్షం/చేర్యాల:** సిద్దిపేట జిల్లా చేర్యాల మండల అర్జునపట్లలోని సింప్లీ ఫ్రెష్ కంపెనీ ఎదుట వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ కార్మికులు గురువారం ఆందోళన చేపట్టారు. పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, లేబర్ చట్టాల ప్రకారం తమకు న్యాయం చేయాలని కార్మికులు యాజమాన్యంను డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న చేర్యాల సీఐ రమేష్ నాయక్, ఎస్ఐ అపూర్వరెడ్డి అక్కడికి చేరుకుని కార్మికులతో మాట్లాడారు. ఇదిలా ఉండగా, కంపెనీలో ఓ వ్యక్తి మహిళా కార్మికుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తూ వేధింపులకు పాల్పడుతున్నట్లు పలువురు మహిళలు పోలీసుల ఎదుట ఆరోపించారు. దీనిపై ఫిర్యాదు చేస్తే విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. వేతనాల పెంపు విషయాన్ని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో కార్మికులు ఆందోళన విరమించారు.

## విజిలెన్స్ దాడులు నిలిపివేయాలి

**ప్రజాపక్షం/గజ్వేల్ః** రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం వివిధ కారణాలను సాకుగా చూపుతూ వేధిస్తోందని గజ్వేల్ ఏరియా అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్ గుప్త విమర్శించారు. గురువారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. క్వింటా ధాన్యానికి 60 శాతం బియ్యం మించి రాదని స్పష్టం చేశారు. అయితే ప్రభుత్వం క్వింటాలు ధాన్యానికి 67 కేజీల బియ్యం ఇవ్వాలని పేర్కొంటూ ఉండడం తగదని తెలిపారు. అంతేకాకుండా ఒకరిద్దరు మిల్లర్లు తప్పు చేస్తే అందరిని దోషులుగా చూపడం తగదని నిలదీశారు. ముఖ్యంగా విద్యుత్ సమస్య పరిష్కరించాలని, మిల్లింగ్ చార్జి పెంచాలని, కఠినమైన ఎఫ్సిఐ నిబంధనలు సడలించాలని, 25 శాతం పెనాల్టీ, 12 శాతం వడ్డీ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గత 12 ఏళ్లుగా ప్రభుత్వం మిల్లర్లకు బకాయపడిన వివిధ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, విజిలెన్స్, ఇన్ఫోర్స్మెంట్, టాస్క్ ఫోర్స్ దాడులు నివారించాలని, సీఎంఆర్ అగ్రిమెంటు ఇరుపక్షాలకు ఆమోదయోగ్యంగా ఉండాలని, పాత గన్నీ బ్యాగ్ ధరను రూ 11 కు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని శుక్రవారం నిర్వహిస్తున్న చలో కలెక్టరేట్ విజయవంతం చేయాలని వివరించారు.

# కెసిఆర్ ఎర్రవల్లిని వీడే వరకు నిరసన

### దళితుల చైతన్యం కోసం త్వరలోనే కార్యాచరణ
### ఎస్‌సి సెల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పోతగళ్ల రవీందర్



**ప్రజాపక్షం/గజ్వేల్ః** అసెంబ్లీ సాక్షిగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై ఎమ్మెల్సీ తాత మధుసూదన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా దళితులు, దళిత సం ఘాల నేతలు డప్పుల మోతతో ఎర్రవల్లిలోని కెసిఆర్ ఫాం హౌజ్ ముట్టడిస్తే ఆ రోడ్లను బిఆర్ఎస్ నేతలు పసుపు నీళ్లు, పాలతో శుభ్రం చేయడం సిగ్గుచేటని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పోతగళ్ల రవీందర్, మాజీ ఎం పీపీ మోహన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్, వర్గల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్గల్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ సిఎం కెసిఆర్ ఆదేశాలతోనే పసుపు నీళ్ల శుద్ధికరణ జరిగినట్లు తాము భావిస్తుండగా, దళితులను చైతన్యం చేసేందుకు త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తామని స్పష్టం చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను దూషించిన నేతలు క్షమాపణ చెప్పాలని డి మాండ్ చేస్తున్న క్రమంలో పసుపు నీళ్ల శుద్ధికరణ తమను ఎంతో బాధిస్తోందని తెలిపారు. దళితుల ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన కెసిఆర్ ఆయన వెళ్లే ఎర్రవల్లి దారిలో దళితుల పాదం పడటాన్ని జీర్ణించుకోలేక పోతుండగా, కెసిఆర్‌ను ఈ ప్రాంతం నుండి వెళ్లే వరకు దళితులు సంఘటిత పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. దళితుల మనోభావాలు దెబ్బ తీసిన కెసిఆర్, ఆ పార్టీ నేతలకు దళిత సమాజం తగిన బుద్ధి చెప్పాలని, ఇందుకోసం పార్టీలకు అతీతంగా కదలి రావాలని చెప్పారు. దళితులకు జరిగిన అవమానాన్ని దృష్టిలో పెట్టుకొని ఇక్కడి దళిత మేధావులు, ఉద్యోగులు, యువత, విద్యార్థులు కలిసి రావాలని వివరించారు.

# దళితులపై వివక్ష రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం



**ప్రజాపక్షం/కొండపాక :** దళితులు గిరిజనుల పై వివక్ష వ్యవహరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనక రాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ ను కులం పేరుతో అవమాన పరిచినందుకు నిరసనగా కెసిఆర్ ఫామ్ హౌస్ వద్ద దళితులు నిరసన వ్యక్తం చేస్తే మలినమైందని ఆ ప్రాంతాన్ని బిఆర్ఎస్ వారు శుద్ధి చేయడం దళితులను అవమానపరిచినట్టేనని పేర్కొన్నారు. కుల దురాహంకారానికి పాల్పడుతున్న నాయకులు పదవులలో కొనసాగడానికి అర్హత లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వాసరి లింగారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సర్పంచ్ కొయ్యడ వెంకటేశం, మండల ఉపాధ్యక్షుడు చెంది కర్ణాకర్, యూత్ ప్రెసిడెంట్ వేముల బాబు, మండల కార్యదర్శి సిద్ధులు, సీనియర్ నాయకులు ఆరెపల్లి శ్రీనివాస్, పంజా చిరంజీవి, పంజా అఖిల్, వివిధ గ్రామాల సర్పంచులు కొలుపుల గంగాధర్, బొమ్మ మల్లయ్య, పావని శశిదర్ రెడ్డి పాల్గొన్నారు.

# నిరుపేదల సంక్షేమమే పల్లా ధ్యేయం

### -బిఆర్ఎస్ పార్టీ నాయకుడు చొప్పరి సాగర్



**ప్రజాపక్షం/మద్దూరు/ ధూల్మిట్ట :** ఆపదలో నిరుపేదల కుటుంబాలకి అండగా నిలువడమే కాకుండా, వారికి ఉచిత వైద్యం అందిస్తూ, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు అన్ని రకాలుగా భరోసా కల్పిస్తున్నారని, బిఆర్ఎస్ పార్టీ ధూల్మిట్ట మండల క్లస్టర్ ఇంచార్జి చొప్పరి సాగర్ అన్నారు. ధూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బందారం లక్ష్మి యాకూబ్ గౌడ్‌కు 15 వేల రూపాయల విలువైన చెక్కులను సాగర్ అందజేశారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ జనగామ నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజలకు ఎంఎల్ఏ సొంత నీలిమా హాస్పటల్‌లో ఒక్క రూపాయి కర్చు లేకుండా ఉచిత వైద్యం అందిస్తూ. అవసరమైన మరి కొందరికి సిఎం ఆర్ఎఫ్ మరియు ఎల్ఓసి చెక్కులను ఇస్తూ అండగా ఉన్నాని తెలిపారు. ఈ సందర్భంగా అబ్ధిదారులు ఎంఎల్ఏ పల్లాకు, సాగర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారికి జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు దాసరి శ్రీను, తుపాకుల పెద్ది రాజు, ఇస్తారీ సాయిలు, వార్డు సభ్యులు నర్మెట కాశి రాములు, గంగుల సత్తయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 'మెరీడియన్'లో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం

### క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకోవద్దు
### జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జి సౌజన్య

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ః** విద్యార్థులు క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకోవద్దని, ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జి సౌజన్య అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మెరిడియన్ కళాశాలలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ నుండి కె. సౌజన్య, డిఎంహెచ్ఒ డా. ధన్ రాజ్, పిసిఎన్‌సిడి డా. వినోద్,డా. స్వర్ణ కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితం చాలా విలువైనదని,ఏ సమస్యకైనా పరిష్కారం ఉంటుందని,మానసిక ఒత్తిడి ఉన్నప్పుడు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులతో పంచుకోవాలని, ఒంటరిగా ఉండవద్దని, సానుకూల ఆలోచనలతో, మంచి నిద్ర,ఆరోగ్యకరమైన ఆహారం, యోగా,




ధ్యానంతో మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, చిన్న వైఫల్యాలకు నిరుత్సాహపడవద్దని సూచించారు. ఈ సమావేశంలో కళాశాల డైరెక్టర్లు వి. దేవేందర్ రెడ్డి, రాజా వెంకట్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ రాజేందర్ రెడ్డి, సౌజన్య, కార్తీక్ కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి

**ప్రజాపక్షం/కొండపాకః** మండలంలోని దుద్దెడ, బందారం గ్రామాల్లో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర నాయకులు ర్యాగాల్ల దుర్గయ్య, దుద్దెడ సర్పంచ్ మిద్దె శివకుమార్, బిజెపి జిల్లా కేన్సిల్ సభ్యుల్ గడ్డమీది రామస్వామి, గ్రామ రజక సంఘం అధ్యక్షులు బుచ్చిగారి మల్లయ్య, ర్యాగాల్ల బుచ్చయ్య, అమ్ముల బాల నర్సయ్య, బర్మా కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

### సర్పంచ్ బైర మానస రాజేందర్

**ప్రజాపక్షం/బెజ్జంకిః** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్పంచ్ బైర మానస రాజేందర్ అన్నారు.గురువారం మండల పరిధిలోని దాచారం గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో ఎస్‌టి కాలని నుండి స్మశాన వాటిక వరకు సుమారు 800 మొక్కలను నాటరు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాన్ని పచ్చదనంతో ఆహ్లాదకరమైన వాతరణాన్ని తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి నాటిన మొక్కను సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని అప్పుడే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతవరణాన్ని అందించగలమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దీటి బాల్‌నర్సు,వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు పాటుపడాలి: సర్పంచ్ లీలా



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** దొరల పాలనకు వ్యతిరేకంగా, గడీలల్లో దొరల అరాచకాలపై తిరగబడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన తెలంగాణ నిప్పుకణిక చాకలి ఐలమ్మ అని,అమే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ధూల్మిట్ట గ్రామ సర్పంచ్ గునుకుల లీలా జగన్‌మోహన్ రెడ్డి, ధూల్మిట్ట మండల రజక సంఘం అధ్యక్షుడు బావండ్లపల్లి కృష్ణయ్య, ధూల్మిట్ట గ్రామ రజక సంఘం అధ్యక్షుడు, మాజీ ఉప సర్పంచ్ తుషాలపురం కనుకయ్యలు అన్నారు. ధూల్మిట్ట మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ 41వ వర్ధంతిలో గ్రామ సర్పంచ్ గునుకుల లీలా జగన్‌మోహన్ రెడ్డి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాలులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఐలమ్మ వీరత్వాని కొనియాడారు. భూమి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొరల పెత్తానానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటీసీ నాచగోని పద్మా వెంకట్ గౌడ్, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు సుదరగిరి భాస్కర్, వివిధ కులసంఘాల నాయకులు, గ్రామ ప్రముఖులు, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి

**ప్రజాపక్షం/బెజ్జంకిః** వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం గురువారం మండల కేంద్రంలోని రజక సంఘం మండలాధ్యక్షుడు దీటి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ బొల్లం శ్రీధర్, ఎస్ఐ తోట తిరుపతి హజరై పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ఆని అమె చేసిన పోరాటాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతాయని పేర్కొన్నారు.చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ రజకులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దూమాల మహేష్, సిపిఎం మండల కార్యదర్శి శ్రీనివాస్, ముదిరాజ్ సంఘ నాయకులు కొరివి తిరుపతి,బోనగిరి లింగం,రజక సంఘం నాయకులు బాలయ్య, శ్రీనివాస్ పరమేష్, రామచంద్రం పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి మంత్రి పరామర్శ

**ప్రజాపక్షం/గజ్వేల్ః** ఎర్రవల్లి ఘటనలో తీవ్రంగా గాయపడి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిని గురువారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం, సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, పర్యాటక శాఖ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గుప్త, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు అందుతున్న వైద్య సేవలు, సంఘటనకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నర్సారెడ్డికి మెరుగైన వైద్యం అందించాలని మంత్రి నిమ్స్ వైద్యులకు సూచించారు.

## యోగా పోటీలకు ఎంజెపి విద్యార్థినులు ఎంపిక

**ప్రజాపక్షం/ కమలాపూర్:** జిల్లా స్థాయి యోగా పోటీలలో కమలాపూర్ మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ సౌజన్య తెలిపారు. వివిధ విభాగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థినుల 1214 ఏళ్ళ విభాగంలో ప్రాప్తి (6వ తరగతి), దీక్షిత (7వ తరగతి) లు 1వ స్థానం, శైలజ (7వ తరగతి) 4వ స్థానం, 1012 ఏళ్ళ విభాగంలో సిరి (6వ తరగతి) 1వ స్థానం, సాన్విక (6వ తరగతి) 4వ స్థానం, సహస్ర (6వ తరగతి) 5వ స్థానం, 810 ఏళ్ళ విభాగంలో హారిక (5వ తరగతి) 3వ స్థానం సాధించినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినులను, వారికి పీఈటి సంగీతలను ప్రిన్సిపాల్ సౌజన్యతో పాటు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

## శాంతియుతంగా వినాయక ఉత్సవాలు జరుపుకోవాలి

**ప్రజాపక్షం/ కమలాపూర్:** వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిభావంతో, శాంతియుతంగా, పర్యావరణ హితంగా జరుపుకోవాలని కమలాపూర్ సిఐ పి. నవీన్ కోరారు. కమలాపూర్ పోలీస్ స్టేషన్ లో గణేష్ మండపాల నిర్వాహకులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.... మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీస్, విద్యుత్ శాఖల ముందస్తు అనుమతులు తీసుకోవాలని, ప్రతి మండపం వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ దిలీప్, ఎస్ఐ మధు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సామరస్యంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

**ప్రజాపక్షం/నెక్కొండ:** రానున్న వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో సామరస్యంగా నిర్వహించాలని నెక్కొండ సిఐ ఫణీందర్ సూచించారు. గురువారం నెక్కొండ పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని వివిధ గ్రామాల గణేష్ మండపాల నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిమజ్జనం రోజున డిజేలకు అనుమతి లేదని, రాత్రి 10 గంటల్లోపు నిమజ్జనం పూర్తి చేసుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ రవి, పోలీస్ సిబ్బంది, మంటపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలి

**ప్రజాపక్షం/మంగపేట :** జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ జన విజ్ఞాన వేదిక (జెవీవీ) ములుగు జిల్లా సైన్స్ విభాగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమలాపురం వారి సౌజన్యముతో ఇంచార్జి ప్రధానో పాధ్యాయులు ప్రసాద్ సునీత ల సహకారం తో గురువారం విద్యార్థులు మట్టి గణపతి విగ్ర హాలను దాదాపుగా 100 పైన విగ్రహాలను తయారు చేశారు. ఈ కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి జేవీవీ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం కోసం అహర్నిశలు నరేష్ రమేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లు విడుదల చేయాలి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :**ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని, పాలిటెక్నిక్ విద్యార్థులకు నష్టం చేకూర్చే జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బాలసముద్రంలోని ఏక శిలా పార్కు ముందు డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరాహార దీక్ష చేపట్టారు...ఈ నిరాహార దీక్షకు కుడా మాజీ చైర్మన్, ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ హాజరై మద్దతు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థులను ప్రభుత్వం రోడ్డున పడేసిందని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో ముందుండి పోరాడిన విద్యార్థులు, తమ హక్కుల కోసం రోడ్డెక్కాల్సి రావడం అత్యంత విచారకరమని కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం 11 వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం తెచ్చిన జీవో నంబర్ 97 వారి భవిష్యత్తును అగమ్యగోచరంగా మారుస్తుందని ధ్వజమెత్తారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యారంగానికి ప్రాధాన్యం ఇస్తూ సమస్యలు తీర్చాలి, లేకపోతే విద్యార్థి లోకం ఉద్యమిస్తుందని సుందర్ రాజ్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ నాయకులతో సహ పెద్ద సంఖ్యలో విద్యార్థులు, పలువురు బీసీ నేతలు పాల్గొన్నారు.

## దళితులను అవమానిస్తే సహించేది లేదు



**ప్రజాపక్షం/మంగపేట :** 2026 సెప్టెంబర్ 7న బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్‌హౌస్ సమీపంలో పలువురు దళితులు శాంతియుతంగా నిరసన కార్యక్రమం నిర్వహించిన అనంతరం, వారు నడిచిన ప్రజారహదారిని పసుపు నీటితో శుద్ధి చేసిన ఘటనపై కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ తీవ్రంగా స్పందించింది. దళితులు నడిచిన ప్రజా రహదారిని పసుపు నీటితో శుద్ధి చేయడం ద్వారా వారిని అవమానించేలా, సామాజికంగా వివక్ష చూపేలా వ్యవహరించిన వారిపై 2023 తదితర వర్తించే చట్టాల ప్రకారం సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కాంగ్రెస్ నాయకులు కోరారు.ఘటనలో పాల్గొన్న ప్రతి ఒక్కరిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. కులవివక్ష,అంటరానితనం వంటి సామాజిక దురాచారాలకు ప్రజాస్వామ్య భారతదేశంలో ఎలాంటి స్థానం లేదని,దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పల్లికొండ యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంపెల్లి వీరస్వామి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, గంగెర్ల రాజారత్నం, సప్పిడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/ నర్సంపేట:** వరంగల్ రోడ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచి, ఉన్నత పదవులకు ఎన్నికైన, ఉత్తమ సేవలకు గుర్తింపు పొందిన అసోసియేషన్ సభ్యులను గురువారం ఘనంగా సన్మానించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగిశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఖానాపురం మండలం పిఆర్‌టియూ మండల అధ్యక్షులుగా ఎన్నికైన అల్వాల భిక్షపతి, పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పెండెం భాస్కర్, లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా ఎన్నికైన మోతే ఇంద్రసేనారెడ్డి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన జరుపుల భద్రు, మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన భూక్య రాజలింగం, పద్మశాలి సంఘం సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన పెండెం రాజులను ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ సభ్యులు వివిధ రంగాల్లో సాధిస్తున్న విజయాలు తమందరికీ గర్వకారణమని, ఒకరి విజయాన్ని మరొకరు ప్రోత్సహించుకోవడం ద్వారా సమాజంలో సానుకూల వాతావరణాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. మన సభ్యుల విజయాలు వ్యక్తిగత విజయాలు మాత్రమే కాదు అవి మొత్తం వాకర్స్ అసోసియేషన్ కుటుంబానికి గర్వకారణం. ప్రతిభను గుర్తించడం, సేవలను గౌరవించడం, విజయాలను అభినందించడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల సాంబయ్య, మోర్తాల రామ్‌రాజ్, దూపటి కృష్ణమూర్తి, అబ్బరబోయిన వెంకన్న, కుతూరు వీరారెడ్డి, జూలపల్లి రాజేశ్వరరావు, గద్దే శ్రీనివాసరావు, బండి సుధాకర్, వంకాయలపాటి భద్రి, వడిచర్ల సురేష్, కొలువుల శ్రీనివాసు తదితర వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల బలోపేతమే లక్ష్యం

**ప్రజాపక్షం/చిట్యాల:** చిట్యాల మండలంలోని శ్రీ మహాలక్ష్మి మండల సమాఖ్య 18వ వార్షిక మహాసభను గురువారం మండల సమాఖ్య కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని గ్రామ సమాఖ్యల అధ్యక్షురాళ్లు ఈ మహాసభకు హాజరయ్యారు. సంఘాల పనితీరు, గ్రామ సమాఖ్యల నిర్వహణ, ఆర్థిక లావాదేవీలు, నాయకత్వ మార్పిడి తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మండల సమాఖ్యకు నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా ఎండి దర్గా, కార్యదర్శిగా పాసిగడ్డ నిర్మల, కోశాధికారిగా లతను ఎంపిక చేశారు. మహిళా సంఘాలను మరింత బలోపేతం చేస్తూ సభ్యుల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జయశ్రీ, అసిస్టెంట్ మేనేజర్ సుమన్ , సిసి సాంబశివుడు, ఏపిఎం కోటేశ్వరరావు, అన్ని గ్రామ సమాఖ్యల వివోఏలు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ పనితీరు కనబరిచిన వివోఏలకు ఎంపిడిఓ జయశ్రీ ఆధ్వర్యంలో ప్రశంసాపత్రాలు అందజేశారు.

## కార్మిక హక్కులపై ఉక్కుపాదం!

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక, కర్షక హక్కులను కాలరాస్తూ, కార్పొరేట్ శక్తులకు కష్టజీవుల సంపదను కట్టబెట్టే విధానాలను అవలంభిస్తోందని సిఐటియూ వరంగల్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ ఆరోపించారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం కార్మిక, కర్షక ఐక్య ఉద్యమాల్లో ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, యువత పెద్దయెత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వరంగల్ నగరంలోని కాశిబుగ్గ లక్ష్మీపురం కమ్యూనిటీ హాల్‌లో గురువారం సిఐటీయూ జిల్లా విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షుడు ఎండి బషీర్ అహ్మద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆరూరి రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేస్తూ దేశ సంపదను తుమ్మల సాంబయ్య, జిల్లా కోశాధికారి జన్ను ప్రకాష్, ఎండి మహబూబ్ పాషా, నాగపురి వెంకటేశ్వర్లు, తోగటి బ్రహ్మచారి, రజిత, మౌనిక, సాంబయ్య, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఆర్థిక సహాయం అందించిన దుగ్గింపుడి రంజిత్ రెడ్డి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ సిపిఐ కాలని డబ్బాల ప్రాంతానికి చెందిన వినీష్ అనే వ్యక్తి గత కొంతకాలంగా ఊపిరితిత్తుల సమస్యలతో, మంచానికి పరిమిత పై ప్రాణపాయ స్థితి లోకి చేరుకున్నారు. ఇద్దరు పిల్లలు,తన భార్య, తన తల్లి ఆర్థిక ఇబ్బందుల కారణంగా బతుకు భారంగా మారడంతో, ఈ విషయమై ఓ కథనం ప్రసారం కాగా , అది చూసిన దుగ్గింపుడి రంజిత్ రెడ్డి వెంటనే స్పందించి గురువారం కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.అదేవిధంగా వారి పాపతో ఒక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ విద్యవైద్య హక్కుల ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఆర్థిక సమస్యతో బాధపడుతున్న వారికి ఆర్థిక సాయం అందించి, భారత దేశంలో ధనికులతో సమానంగా పేద ప్రజలకి విద్యా,వైద్యం అందేలా చూడటమే, ఇక్కడినుండే ఈ చైతన్య కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.ప్రజా ప్రతినిధులు ఓటు కోసం వస్తే విద్యా వైద్యం సమానంగా అందిస్తేనే మా ఓటు వేస్తామని చెప్పాలని ఆయన తెలియజేయడం జరిగింది.

## ఆరోగ్య పరిరక్షణకు రక్త పరీక్షలు ఎంతో అవసరం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ సాయిబాబా మందిరంలో గురువారం భక్తులు, అవసరార్థుల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని ఉచిత రక్త పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్ ప్రారంభించి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడంతో పాటు వ్యాధులను ముందస్తుగా గుర్తించేందుకు రక్త పరీక్షలు ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ క్రమం తప్పకుండా అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా మందిర ధర్మకర్త, పిఆర్ఓ నిమ్మల శ్రీనివాస్ స్వయంగా రక్త పరీక్షలు చేయించుకున్నారు. మందిర సిబ్బంది రాజు, సాయి కృష్ణ తదితరులు కార్యక్రమానికి సహకరించారు. భక్తులు, అవసరార్థులు ఈ ఉచిత రక్త పరీక్షల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

## ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

**ప్రజాపక్షం/నెక్కొండ:** ఎల్‌నినో ప్రభావంతో పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సూరిపల్లిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ గద్దం రజిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ నాగరాజు మాట్లాడుతూ తక్కువ నీటితో సాగు చేసే మినుములు, ఆముదం, జొన్న, పొద్దుతిరుగుడు, వేరుశనగ, బంతి వంటి పంటలను ఎంచుకోవాలని సూచించారు. ఉద్యాన అధికారి తరుణ్ ఆయిల్‌పామ్ సాగు, బిందు సేద్యం, నీటి కుంటల ఏర్పాటు, పండ్ల తోటలకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను వివరించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సూరిపల్లి చైర్మన్ మాదటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాజశేఖర్, ఏఈవో అఖిల్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు 10వ వార్డు కౌన్సిలర్ వినతి

**ప్రజాపక్షం/నర్సంపేట:** నర్సంపేట మున్సిపాలిటిలో పరిపాలన గాడి తప్పుతోందని, ప్రజలకు అందాల్సిన మున్సిపల్ సేవలు నిలిచిపోతున్నా బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన కమిషనర్ నుంచి సరైన స్పందన కనిపించడం లేదని 10వ వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ తీవ్రంగా విమర్శించారు. మున్సిపల్ పరిపాలనపై తగిన అనుభవం, అవగాహన కలిగిన అధికారిని నియమించాల్సిన అవసరం ఉందని కోరుతూ జిల్లా కలెక్టర్ సత్యశారదకు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు నెల రోజులుగా మున్సిపాలిటీ డిజిటల్ కీ హోల్డర్‌లోఅసిస్టెంట్ మేనేజర్ సుమన్ , సిసి సాంబశివుడు, ఏపిఎం ఉన్నప్పటికీ సమస్యను పరిష్కరించడంలో కమిషనర్ తీసుకున్న చర్యలేమిటో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. డిజిటల్ కీ సమస్య కారణంగా జనన, మరణ ధృవీకరణ పత్రాలు, ఇంటి నెంబర్లు, ఆస్తుల మ్యుటేషన్లు, ట్రేడ్ లైసెన్సులు తదితర ప్రజా సేవలు ప్రభావితమవుతున్నాయన్నారు ప్రజల నుంచి పన్నులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ ప్రజలకు సేవలు అందించడంలో ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. నెల రోజులుగా డిజిటల్ కీ సమస్య కొనసాగుతున్నా పరిష్కారం ఎందుకు కాలేదని, పెండింగ్ దరఖాస్తులపై కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకున్నారని విమర్శించారు.

# వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం







**ప్రజాపక్షం/వెల్దుర్తి:** మెదక్ జిల్లా వెల్దుర్తి లో చాకలి ఐలమ్మ వర్ధంతి వెల్దుర్తి రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అలాగే పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెల్దుర్తి లో తెలంగాణ వీరనారి, ధైర్యసాహసాలకు ప్రతీక చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి సర్పంచ్ ఆదర్శ్ ఉప సర్పంచ్ శ్రవణ్ బిజెపి జిల్లా నాయకులు శ్రీనివాస్ గౌడ్ రజక సంఘం నాయకులు ఉపాధ్యాయులు వెంకటస్వామిఖదీర్ పాషా,రేణుక, ప్రశాంతి, రాము తదితరులు, బోధనేతర సిబ్బంది యాదగిరి, మహేష్, రాజు, సిఆర్ పి రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/రేగోడు :**తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి రేగోడ్ గాంధీ చౌక్ వద్ద గురువారం రజక సంఘం ఆధ్యర్వంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రేగోడ్ మండల రజక సంఘం అధ్యక్షుడు రాములు నాయకులు గోపాలకృష్ణ భూమ్ రెడ్డి శంకర్ నారాయణ వెంకటేశం తదితరులు ఉన్నారు

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** దొరల పాలనకు వ్యతిరేకంగా, గడీలల్లో దొరల అరాచకాలపై తిరగబడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన తెలంగాణ నిప్పుకణిక చాకలి ఐలమ్మ అని,అమే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ధూల్మిట్ట గ్రామ సర్పంచ్ గునుకుల లీలా జగన్మోహన్ రెడ్డి, ధూల్మిట్ట మండల రజక సంఘం అధ్యక్షుడు బావండ్లపల్లి కృష్ణయ్య, ధూల్మిట్ట గ్రామ రజక సంఘం అధ్యక్షుడు, మాజీ ఉప సర్పంచ్ తుషాలపురం కనుకయ్యలు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటీసీ నాచగోని పద్మా వెంకట్ గౌడ్, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు సుదరగిరి భాస్కర్, వివిధ కులసంఘాల నాయకులు, గ్రామ ప్రముఖులు, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కొండపాక:** మండలంలోని దుద్దెడ, బందారం గ్రామాల్లో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర నాయకులు ర్యాగాల్ల దుర్గయ్య, దుద్దెడ సర్పంచ్ మిద్దె శివకుమార్, బిజెపి జిల్లా కేన్సిల్ సభ్యుల్ గడ్డమీది రామస్వామి, గ్రామ రజక సంఘం అధ్యక్షులు బుచ్చిగారి మల్లయ్య, ర్యాగాల్ల బుచ్చయ్య, అమ్ముల బాల నర్సయ్య, బర్మా కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/బెజ్జంకి:** వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు గురువారం మండల కేంద్రంలోని రజక సంఘం మండలాధ్యక్షులు దీటి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా సర్పంచ్ బొల్లం శ్రీధర్,ఎస్ఐ తోట తిరుపతి హజరై పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహనికి పూలమాలలు వేసి నివాలర్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దూమాల మహేష్,సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్,ముదిరాజ్ సంఘ నాయకులు కొరివి తిరుపతి,బోనగిరి లింగం,రజక సంఘం నాయకులు బాలయ్య,శ్రీనివాస్ పరమేష్,రామచంద్రం,తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం /సంగారెడ్డి :** వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా గురువారం కలెక్టరేట్ పక్కన ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా అదనపు కలెక్టర్ పాండు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ దైర్యసాహసాలకు అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటానికి సమాజం ఎప్పటికి రుణపడి ఉంటుందని అన్నారు. ఆమె జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని,సామాజిక సమానత్వం ఆత్మ గౌరవం కోసం ఆమె చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, జిల్లా అధికారులు వివిద కుల సంఘాల నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** భూమి కోసం దొరలు, జమీందారుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి, తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తి ప్రదాత అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని, నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ ఎన్. సుదర్శన్, డాక్టర్ చిర్రా రాజుతో పాటు పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం, కమలాపూర్:**చాకలి ఐలమ్మ 41వ వర్ధంతిని పురస్కరించుకోని మన రజక సంఘం కమలాపూర్ నాయకుల ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ వద్ద కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతి సర్పంచ్ పబ్బు సతీష్, కమలాపూర్ సిఐ పి. నవీన్, సంఘ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... భూమి కోసం... భుక్తి కోసం.. అలుపెరుగని పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. చాకలి ఐలమ్మను ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

**ప్రజాపక్షం/నెక్కొండ:**తెలంగాణ రైతాంగ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని నెక్కొండలో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హైస్కూల్ సెంటర్‌లోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జనగామ జిల్లాకు ఐలమ్మ పేరును పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాటిపల్లి శివకుమార్, రామారపు వీరస్వామి, లక్ష్మీనారాయణ, రామారపు రాము, భద్రయ్య, బొడ్డుపల్లి రాజు, రామారపు విజేందర్, విజయ్, పొట్లపల్లి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్, వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ శ్రీనివాస్ నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పారని, అలాంటి వీరవనిత అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలన్నారు. బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగేల్లి వెంకటనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో వనిత చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లులర్పించారు.

**ప్రజాపక్షం / నల్లబెల్లి :** తెలంగాణలో బిసిలు రాజ్యాధికారం సాధించడం ద్వారానే వీరవనిత చాకలి ఐలమ్మ ఆశయాలు నెరవేర్చిన వారం అవుతామని బిసి హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. నల్లబెల్లి మండల కేంద్రములో చాకలి ఐలమ్మ 41 వ వర్ధంతి సందర్భంగా స్థానిక రజక సంఘం అధ్యక్షుడు రాపాల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఐలమ్మ విగ్రహావిష్కరణ సమావేశంలో కుమారస్వామి మాట్లాడుతూ తెలంగాణలో నిజాంతో కుమ్మక్కైన భూస్వాములు దేశ్ ముఖ్ ల ఆగడాలకు అణిచివేతకు, బానిసత్వానికి వ్యతిరేకంగా ఎదురు తిరిగిన వీరవనిత ఐలమ్మ అన్నారు. ఈ పోరాటంతో భూస్వాములు పల్లెలు ఒదిలి పారిపోగా తెలంగాణ భూస్వాముల వెట్టిచాకిరి నుంచి విముక్తి కావడంతోపాటు, పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారనీ ఆ పోరాటంలో నాలుగు వేల మంది అమరులైనారనీ అన్నారు. ఐలమ్మ సాగించిన వీరోచిత పోరాట స్ఫూర్తిగా నేడు, అగ్రకుల ఆధిపత్య రాజకీయ పార్టీలను యాచించే స్థాయి నుంచి బిసిలు రాజ్యాధికారం సాధించి శాసించే స్థాయికి ఎదగాలన్నారు .ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాల్ ,చలపతి లక్ష్మి నారాయణ ,సర్పంచ్ నాగెల్లి జ్యోతి, సిపిఎం నాయకులు కడియాల మనోహర్, బొడిగె సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

**ప్రజాపక్షం/ వరంగల్:** వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) ఛైర్‌పర్సన్ గుండు సుధారాణి అన్నారు. వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం న్యూ శాయంపేట జంక్షన్‌లోని చాకలి ఐలమ్మ ప్రజా సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కుడా, ఇతర శాఖల అధికారులు, ప్రజా సంఘాల నాయకులు, తదిత

**ప్రజాపక్షం/ఖానాపురం:**తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరవనిత చాకలి ఐలమ్మ 41వ వర్ధంతిని ఖానాపురం తహసీల్దారు కార్యాలయంలో గురువారం అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు, డిప్యూటీ తహసీల్దారు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ సామాజిక చైతన్యానికి ఆమె పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. 2022 నుండి తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు, జిపిలు, జూనియర్ అసిస్టెంట్లు, తహసీల్దారు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/జఫర్‌గఢ్:** జఫర్‌గఢ్ మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సీపీఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి సోమయ్య, జిల్లా కమిటి సభ్యురాలు ఎండీ షబానా మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు సుధాకర్, శ్రీను, ఇక్బాల్, నక్కయ్య, రాజు, రజిత, బిక్షపతి, సమ్మయ్య, రవి, కొమురయ్య, నరసింహరాజు, కొమురయ్య, కుమార్, రఘుపతి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలు స్ఫూర్తిదాయకమని ఆమె ఆశయాలను కొనసాగించాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని సుభాష్ కాలనీలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించేవారని గుర్తు చేశారు. కానీ నేటి ఈ ప్రభుత్వం మహనీయులను మర్చి పోవడం చాలా బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. ఆమె భౌతికంగా లేకపోయినా, ఈ భూప్రపంచం ఉన్నన్ని రోజులు ప్రజల హృదయాల్లో ఆమె పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కటకం జనార్ధన్, సెగ్గం సిద్దు, మాడ హరీష్ రెడ్డి, మేకల సంపత్ కుమార్, కౌన్సిలర్లు రాజు, కట్ల పూర్ణం, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ములుగు:**తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను గురువారం ములుగు జిల్లా సంక్షేమ భవన్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. అభివృద్ధి అధికారి బి రామ్మోహన్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ ఉద్యమకారిణిగా, వీరవనితగా చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన ధీరవనితగా, సామాజిక పరిణామానికి మార్గదర్శకంగా నిలిచిన స్త్రీ ధైర్యశాలిగా ఆమెను గుర్తు చేసుకున్నారు. బి గోపాల్‌చారి, నాలుగవ తరగతి ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గూడూరు:** గూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు గురువారం రజక సంఘం అధ్వర్యంలో వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు, కార్యక్రమంలో రజక సంఘం నాయకలు రాసమల్ల యాకయ్య రాసమల్ల రాములు అన్నారు. అణగారిన వర్గాల కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో రజక సంఘం నాయకలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/పాలకుర్తి:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ 41వ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంలో చిట్యాల ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాపారావు, మహేందర్ నాయక్, ఎల్లయ్య, దామోదర్, కళింగరావు, కరుణాకర్, పవన్, వెంకటయ్య, సీపీఐ ఎంఎల్ లిబరేషన జిల్లా కార్యదర్శి సాంబయ్య, నాయకులు కనకరాజు, సారయ్య, బాబు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, చాకలి ఐలమ్మ మనుమరావు, మహిళా కమిషన్ అభిగౌడ్, జనగామ మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి, జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ యాదవ్, రజక సంఘం నాయకులు పాల్గొనడం జరిగింది.





